పాఠకులపై
సినిమా రంజని
సమ్మోహనాస్త్రం!!
త్వరలో నేడూనుకు వస్తోంది!

PUBLISHED SIMULTANEOUSLY FROM HYDERABAD & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO.

ANDHRA PATRIKA—Regd. No. H/HD 231—Licenced to post without prepayment - హైదరాబాద్ - ఆదివారం - 14-9-1986 - సంపుటం: 73 - సంచిక 161 - పుటలు: 10 - వెల: 80 పైసలు - ★ HYDERABAD EDITION

ఆయుర్వేదౌషధములు
సమ్మోహనమైన చవనప్రాశ లేహ్యం, మందార తైలం, నర్వీటాల్, వాక్యశాంతి, సిద్ధమకరధ్వజ, చందమామరస మొదలగు ఆయుర్వేదీయ బొనరములు సరసమైన దరలకు లభించు చోటు:
ఆయుర్వేదిక్ మెడికల్ హాల్
కాచిగూడ (Y. M. C. A. పైప)
హైదరాబాద్.

ప్రతిపక్షాలకు ఎన్. టి. ఆర్. స్పష్టీకరణ

విద్యార్థులకు ఏహామీ ఇవ్వలేదు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, సెప్టెంబర్ 13

హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టుకు వెళ్లనని అటు నవసంపూర్ణతసమితికిగాని, రిజర్వేషన్ల సమస్యపై కొత్త కమీషన్ను వేస్తామని ఇటు సమసంగ్రామ పరిషత్‌కుగాని తాను అచ్చితంగా ఏమీ చెప్పలేదని ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు నేడు ప్రతిపక్షాల ప్రతినిధులకు తెలిపారు.

రిజర్వేషన్ల సమస్యలపై ప్రతిపక్షాల ప్రతినిధులతో ముఖ్యమంత్రి జరిపిన సమావేశంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ వ్యవహార కార్యదర్శి శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు విలేఖరులకు ఈ విషయం చెప్పారు. అయితే ఈ రెండు ప్రతిపాదనలను పరిశీలిస్తామని ముఖ్యమంత్రి ప్రతిపక్షాలకు తెలిపారని ఆయన వివరించాడు.

ముఖ్యమంత్రి ఇంట్లో నేటి ఉదయం జరిగిన ఈ చర్చలలో కాంగ్రెస్ (ఐ) తరపున శ్రీ కె. రోశయ్య, వి. జె. పి. అధ్యక్షుడు శ్రీ బంగారులక్ష్మణ్, జనతాపార్టీకి చెందిన శ్రీ నర్సిరెడ్డి, సి. పి. ఎం. పార్టీకి చెందిన శ్రీ లావుడాలంగంగాధరరావు, శ్రీ వందూరి ప్రసాదరావు, సీపీఐ కార్యదర్శి శ్రీ గిరిప్రసాద్, మజ్లిస్ నాయకుడు శ్రీ మక్బూల్ మొయిద్దీన్, ఎంసీపీఐ తరపున ఆపార్టీ కార్యదర్శి పాల్గొన్నారు.

రిజర్వేషన్ల విషయంలో జాతీయ ఏకాభిప్రాయం కుదిరాలనే ప్రతిపాదనను హర్షిస్తూ కొత్తకమిషన్ వేయాలని కొందరు సూచించగా వీలైతే అన్నిపార్టీలతో ఏకాభిప్రాయాన్ని సాధించి సమస్యను పరిష్కరించాలని పరిశీలిస్తామని శ్రీ నాయుడు చెప్పారు. ఈ విషయంలో జాతీయ ఏకాభిప్రాయ సాధనకు చొరవ తీసుకునేందుకు ప్రయత్నించాలని, కొత్తకమిషన్ వేసి జనాభాసేకరణ జరపాలనే అభిప్రాయాలు కూడా వ్యక్తమైనట్లు తెలిపారు. సోమవారం నాడు మేధావులతో ముఖ్యమంత్రి చర్చలు జరుపుతారని ఆయన వెల్లడించాడు.

ప్రభుత్వం తప్పించుకోడానికివీలు లేదు

జాతీయ విధానం రూపొందించాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం తప్పించుకోవడానికి వీలులేదని సమస్యను పరిష్కరించడానికి కొత్త కమీషన్ను వేయాలని ప్రతిపక్ష నాయకులు ముఖ్యమంత్రికి స్పష్టం చేసినట్లు తెలుస్తున్నది.

శ్రీ బంగారు లక్ష్మణ్ విలేఖరులతో మాట్లాడుతూ జాతీయ విధానం రూపొందాలనేది ఇప్పట్లో జరిగేదికాదని కొత్త కమిషన్ వేయడానికిముందు జనాభాసేకరణ జరపాలని కోరినట్లు తెలిపాడు. కొత్త కమీషన్‌కు నిర్ణయించబోయే పరిశీలనాంశం గురించి ముందే చర్చించాలని చెప్పామని జనతా ఉపనాయకుడు శ్రీ సర్వారెడ్డి వివరించాడు.

ప్రభుత్వం చర్చలు ముగించి నిర్దుష్టమైన ప్రతిపాదనలు తెలిపితే తమ పార్టీ చర్చించి అభిప్రాయాలను తెలుపగలదని చెప్పినట్లు కాంగ్రెస్(ఐ) నాయకుడు శ్రీ రోశయ్య తెలిపాడు.

చంద్రబాబు వివరణ

రిజర్వేషన్ల సమస్యకు సంబంధించి ఈ సాయంత్రం పత్రికలలో వచ్చిన వార్తల వల్ల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు ఆందోళనను వ్యక్తపర్చాడని ప్రకటిస్తూ ఈ వివరణ ఇచ్చాడు.

రిజర్వేషన్ల సమస్యపై ప్రతిపక్ష నాయకులతో ముఖ్యమంత్రి జరిపిన చర్చల గురించి చెబుతూ, వివిధ వర్గాలతో తాము జరుపుతున్న చర్చల వల్ల కొత్తగా ఒక పట్టుబడ్డమయిన కమిషన్ ఏర్పాటుకు ఏకాభిప్రాయం వస్తున్నదని మాత్రమే ముఖ్యమంత్రి చెప్పినట్లుగా తాము వివరించామని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నాడు.

ఈ సున్నితమైన సమస్యపై జాతీయ స్థాయిలో ఏకాభిప్రాయం రూపొందించడం అవసరమని, ప్రధానమంత్రి ఈ విషయంలో చొరవ తీసుకోవాలని రాజకీయ పార్టీ నాయకులు అభిప్రాయాన్ని వ్యక్తంచేశారని కూడా చెప్పినట్లు తెలిపాడు.

ఈ విషయాలను మాత్రమే తాము చెప్పామని, ముఖ్యమంత్రి విద్యార్థులతో కుదుర్చుకున్న ఒప్పందాలను గాని, ఇచ్చిన హామీలను గురించి గాని తాము ప్రస్తావించలేదని ఆయన స్పష్టం చేశాడు. ముఖ్యమంత్రితో విడిగా జరిగిన చర్చలలో ఈ ఒప్పందాలు కుదిరినందువల్ల వాటిపై తాము వ్యాఖ్యానించలేదని ఆయన తెలిపాడు.

రిజర్వేషన్ల సమస్యపై విద్యార్థి నాయకులతో కుదుర్చుకున్న ఒప్పందంలోని ప్రతి అంశాన్ని కూడా చిత్తశుద్ధితో అమలుచేయడానికి ముఖ్యమంత్రి కట్టుబడి ఉన్నారని ఆయన పునరుద్ఘాటించాడు. ఈ విషయంలో ఎవరికీ కూడా అపోహలు; భయాలు ఉండవలసిన అవసరం లేదని ఆయన అన్నాడు.



ఈ మధ్య ఆందోళనల వల్ల బస్సులు బాగా తగ్గిపోయాయి!....

సంపన్న మహిళ దారుణహత్య

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, సెప్టెంబర్ 13.

సంపన్న కుటుంబానికి చెందిన నలభయి అయిదేళ్ళ మహిళ దారుణ హత్య సంచలనాన్ని సృష్టించింది. దుర్గంధ పూరితమైన ఆ మహిళ శవాన్ని నేటి సాయంకాలం దోమలగూడాలో చిక్కడపల్లి పోలీసులు కనుగొన్నారు. హత్యకు గురయిన ఈ మహిళ కేసును దర్యాప్తు చేయటానికి స్వయంగా డి. జి. పి. (శాంతిభద్రతలు) కమీషనర్ శ్రీ టి. ఎస్. రావు హత్యాస్థలాన్ని సందర్శించారు.

కుమారి దాలిషెనాయ్ అనే ఈ మహిళ గత కొన్నేళ్ళుగా దోమలగూడలోని శ్రీ గులాటీ ఇంట్లో అద్దెకుంటోందనీ, తాను అద్దెకుంటున్న వాటాలో కొంత భాగాన్ని ఆమె ఆనంద్ అనే వ్యక్తికి అద్దెకిచ్చిందనీ, ఆమె హత్యా విషయాన్ని పోలీసులకు ఆనే కబురు చేశాడని పోలీసు అధికారులు తెలిపారు.

దాలిషెనాయ్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ డైరెక్టరనే విషయాన్నీ, ఒకప్పటి ఇన్స్పెక్టర్ జనరల్ పద్మనాభరెడ్డి శ్రీ గులాటీ తమకు చెప్పినట్లు పోలీసులు తెలిపారు.

శవం బాగా కుళ్ళి పోయి కంపు వాసన కొట్టడాన్ని చూస్తే మూడు రోజుల క్రితమే ఈ హత్య జరిగి వుంటుందని పోలీసులు అనుమానిస్తున్నారు.

హంతకులు నిలకడవంతమయిన జీవితాన్ని గడిపేవారని కొందరు పోలీసులకు సమాచారమందించారు. అయినప్పటికీ శవాన్ని చూస్తే హత్య జరిగే ముందు దాలీ హంతకులతో బాగా ప్రతిఘటించినట్లు కనిపిస్తుంది. శవానికి తలపై తీవ్రమయిన గాయాలున్నాయి. మొహమంతా నల్లగా కమిలి ఉబ్బిపోయిందనీ, రెండు చేతుల్ని హంతకులు విరిచేశారనీ, హత్య చేసిన తరువాత ఇంటిలోని విలువయిన వస్తువులన్నీ దోచుకొని పోయారని పోలీసులు తెలిపారు. కేసు దర్యాప్తు కొనసాగుతోంది.

బాలానగర్‌లో ఇల్లు దోపిడీ

నగర శివారులోని బాలానగర్ ప్రాంతంలో నేటి తెల్లవారుజామున మారణాయుధాలు ధరించిన ముగ్గురు దొంగలు ఒక వ్యక్తిని గాయపరిచి దోపిడీ చేసుకొని పారిపోయారు.

బాలానగర్ పోలీస్ స్టేషన్‌కు రెండు కిలోమీటర్ల దూరంలోవున్న హిందుస్థాన్ ఫోటోనిక్స్ లిమిటెడ్ కాలనీలోవున్న అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీ కృష్ణారావు ఇంటి తలుపు గొళ్ళెం పగులగొట్టి లోపలికెళ్ళాడని నిద్రపోతున్న ఆయన భార్య మెడలోని మంగళ సూత్రాన్ని వారు తెంచుకో బోతున్నప్పుడు ఆమె కేకలు వేసిందనీ దాంతో అడ్డు వోయిన శ్రీ కృష్ణారావుని వారు కత్తులతో కర్రలతో గాయపరిచారని పోలీసులు తెలిపారు. తర్వాత వారు మరో గదిలోకి వెళ్లి పెద్ద ఎత్తున బట్టలను దట్టాలను, నగలను దోచుకొని పారిపోయారనీ అంతకు ముందు వారు మరో వీధిలో దోపిడీ చేయటానికి ప్రయత్నించి నప్పుడు ప్రజలు వారిని తరిమేశారని పోలీసులు తెలిపారు.

సాయికిశోర్ సస్పెన్షన్: 15న విశాఖలో పోటీ సభ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, సెప్టెంబర్ 13:

వంపర్షణ సమితి కార్యకలాపాలకు విఘాతం కలగకుండా ప్రవర్తించినందుకు, అన్ని కళాశాలలకు విరుద్ధ ప్రకటనలు జారీ చేసినందుకు అధ్యక్షుడు శ్రీ సాయికిశోర్ చౌదరిని సమితి మండి బహిష్కరిస్తున్నట్లు కార్య నిర్వాహక అధ్యక్షుడు శ్రీ కె. రవీందర్ రెడ్డి, ప్రధానకార్యదర్శి శ్రీ ఎం. ఆర్. వి. రెడ్డి ప్రకటించారు.

ఉద్యమకారుల లక్ష్యాలను దెబ్బతీసే విధంగా శ్రీ చౌదరి ప్రయత్నాలు కొనసాగించాడని వారు ఆరోపిస్తూ తెలుగుదేశం పార్టీ నాయకులతో కుమ్మక్కయి అతను ఈ విధంగా ప్రవర్తించినందుకే బహిష్కరించాల్సివచ్చిందని చెప్పారు.

ఇవాళ లాల్‌బహదూర్ స్టేడియంలోని సమితి కార్యాలయంలో అత్యవసర సమావేశం జరిపి మైనర్టీయాన్ని తీసుకున్నట్లు వారు తెలుపుతూ సాయికిశోర్ చౌదరి వర్గంవారు విశాఖలో ఏర్పాటుచేసే పోటీ సదస్సు విపరమవుతుందని వ్యాఖ్యానించారు.

తనను హత్య చేస్తామని బెదిరించి తెల్లకాగితాలపై సంతకాలు చేయించుకున్నారని శ్రీ చౌదరి చేసిన ప్రకటన పూర్తిగా సత్య దూరమైనదని వారు వ్యాఖ్యానించారు. బాంబర్లిలోని హోటల్‌లో నిన్న జరిగిన చర్చల్లో సభ్యులు వెలిబుచ్చిన అనుమానాలను తీర్చడానికి బదులుగా శ్రీ చౌదరి ఆగ్రహాన్ని వెలిబుచ్చడం శోచనీయమని వారన్నారు. కొన్ని సందర్భాలలో అందరు వెలిబుచ్చిన అభిప్రాయాలను "గొరవిందక" "నేను అధ్యక్షుడ్ని. నేను చెప్పినట్లు మీరంతా వినాలి" అని దిరంకుశధోరణిని కూడ ఆయన అవలంబించారని వారు ఆరోపించారు.

ఇది ఇలా వుండగా వైద్య విద్యార్థులలో చలువుడు శ్రీ చౌదరిని నమ్మకస్తుడు మిగిలిన సమితి కార్యవర్గంతో పూర్తిగా విభేదిస్తున్నారు. 18వ గుంటూరులో జరిగే రాష్ట్ర స్థాయి సదస్సుకు హాజరవకూడదనే నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. అయితే ఈ వర్గమంతా గుంటూరు సదస్సుకు ఒక రోజు ముందు (సెప్టెంబరు 19) విశాఖపట్నంలో పోటీ సదస్సు ఏర్పాటు చేస్తున్నట్లు తెలియవచ్చింది. ఈ సదస్సు ఏర్పాట్ల వెనక కొందరు తెలుగుదేశం పార్టీ శ్రేణుల హస్తాలు వున్నాయని సమితిలోని మరో వర్గం ఆరోపించింది.

కాగా విశాఖపట్నంలో జరిగేసదస్సుకు తమ వర్గంనుంచి ఇద్దరు ప్రతినిధులను పంపదలచిదామని రాష్ట్రస్థాయి కార్యవర్గ సభ్యుడొకరు తెలిపారు.

హైజాకర్లు ఆఫ్ఘన్లా లేక పాకిస్తానీలా?

బొంబాయి, సెప్టెంబరు 13:

కరాచీ విమానాశ్రయంలో పాన్ అమెరికన్ విమానాన్ని హైజాక్ చేసినవాడు ఇప్పుడు ఆఫ్‌గన్ శరణార్థులు లేదా అంతర్జాతీయ ముఠాలు కిరాయికి వ్యాపరిస్తున్న పాకిస్తానీలు అయివుంటారని తాజా సమాచారం తెలుపుతున్నది.

కొన్ని సంస్థలు ఈ పని చేస్తే చేశామని మరికొన్ని అసలు మూకేం తెలియదని చెప్పుకున్నాయి. విలాసికి ఆ సంస్థలలో కొన్నిటి పేర్లు ఇరువురలో వినబడేవి. హైజాకింగ్ చరిత్రలోనే ఆ పేర్లు వినబడుతూ వుండేవి. ఇప్పుడు ఆ పేర్లు వినబడకపోవడం ఇదే ప్రథమం.

ఒక్క హైజాకరు తాను పాలస్తీనా కమెండోనని చెప్పుకున్నాడు. కాని అందులో నిజం ఇంతవరకు తేలలేదు. హైజాకర్లు అరబ్‌లు కాకపోవచ్చునని తెలిసింది. ఇంతకూ హైజాకర్లు మాట్లాడిన భాష ఏమిటో ఆ విమాన ప్రయాణికులు పరిగా చెప్పలేకపోయారు. అరబిక్ వలె వుందని మాత్రం అన్నారు.

పాకిస్తాన్‌లో ఆఫ్‌గన్ శరణార్థులు ఎవరూ కాదనలేదు. మాజీ ప్రధాని ఎన్నో నేరాలు చేస్తూ వుంటారు. మాట్లాడటం చూడగా వారు పాకిస్తానీలు ఎందుకు కాకూడదని తోస్తున్నది.

కొందరు పష్టో లేదా దారి భాషలో మాట్లాడారు. అది అరబిక్‌లాగా తోచింది. ప్రయాణీకులకు, వారిలో చాలా మంది పశ్చిమ భారత్ నుంచి వచ్చిన వారే.

శ్రీ జియావుల్‌హక్ యీ హైజాకర్లతో మాట్లాడిన సంగతి శ్రీ రాజీవ్‌కు తెలియజేశాడు. ఆ వార్త యింత వరకు తెలియలేదు. ఆ వార్త యింత వరకు ఎవరూ కాదనలేదు. మాజీ ప్రధాన శేష పేజీ చూడండి)

అస్ట్రేలియా 9/308

లండీఫుర్, సెప్టెంబరు 13:

అస్ట్రేలియా, భారత అండర్ 25 ఏ లెవెన్ జట్లు మధ్య మూడు రోజుల మ్యాచ్‌లో రెండవ రోజు అస్ట్రేలియా జట్టు నేడు రెండవ ఇన్నింగ్స్‌లో తొమ్మిది వికెట్ల నష్టానికి 308 పరుగులు సాధించి డిక్లేర్ చేసింది. దీనితో భారత జట్టుపై 76 పరుగుల ఆధిక్యత లభించింది.

114 పరుగులకే అయిదు వికెట్లు కోల్పోయిన అస్ట్రేలియా జట్టు గ్రెగ్‌రిచి, గ్రెగ్‌రీమెయర్‌ల ఆటలో పుంజుకుంది. వీరి రెండు వికెట్లు, 10 బౌండరీలతో మొత్తం 96 పరుగులు, డయర్ 8 బౌండరీలతో 61 పరుగులు చేశారు. రిచి వికెట్లను అజయ్ శర్మ పడగొట్టగా, జహీర్ అజయ్ శర్మ బౌలింగ్‌లో పూణ జాతీకు కాచ్ యిచ్చి అవుటయ్యాడు.

భారత బౌలర్లు ఆర్. పి. సింగ్ 2, వి. అరుణ్ 2, శేషరామకృష్ణన్ 1, అజయ్ శర్మ 1, అజేయ్ శర్మ 2, సంజు 1 వికెట్లు పడగొట్టారు.

రెండవ ఇన్నింగ్స్‌లో రెండవ రోజు ఆట ముగిసే సమయానికి భారత్ అండర్ 25 ఎలెవెన్ 21 పరుగులు సాధించింది, ఓపెనర్లు పూణవాలా, సిద్ధు ఆడుతున్నారు.

నావ మునిగి 60 మంది మృతి

ధాకా, సెప్టెంబరు 13:

బరిసాల్ పట్టణం వద్ద కాలువదగ్గర పడిలో ఒక నావ మునిగి పోవడంవల్ల అంచుమీంచు 60 మంది మరణించినట్లు భావిస్తున్నారు. ఇంతవరకూ మూడు మృత దేహాలను వెలికి తీశారు.

ఒప్పందానికి సంగ్రామ పరిషత్ గుడ్ బై?

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, సెప్టెంబరు 13:

ప్రభుత్వంతో కుదిరిన ఒప్పందాన్ని ఆంధ్రదేశ్ సమసంగ్రామ పరిషత్ రద్దు చేసికోవటానికి తీర్మానించినట్లు విశ్వసనీయంగా తెలిసింది.

ప్రభుత్వంతో కుదిరిన ఒప్పందాన్ని తాము అంగీకరించబోమనీ, ఒప్పందంపై సంతకాలు చేసిన నాయకులందరిపై చర్య తీసుకుంటామని విప్లవరాత్రి ప్రకటించిన పరిషత్ తిరుగుబాటు దారులు నేడు ఉస్మానియా విశ్వవిద్యాలయం హాస్టల్‌లో అధ్యక్షుడు శ్రీ ఆర్. త్రివ్వయ్యతో సమావేశం జరిపి ఒప్పందాన్ని రద్దు చేసుకొనటానికి నిర్ణయించినట్లు తెలిసింది.

వాడీ, వేడీ వాతావరణంలో జరిగిన ఈ సమావేశానికి ఆనంతపురం, తిరుపతి మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాలకు చెందిన సభ్యులు హాజరై శ్రీ కృష్ణయ్యపై ప్రశ్నలు శరవరంపరగా కురిపించారనీ, కుదిరిన ఒప్పందంలోని అనుమానాలను వెలిబుచ్చినప్పటికీ ఆయన పరిగా సమాధానాలు చెప్పలేకపోయారని తెలిసింది.

ఉద్యమాన్ని ఉధృతంగా కొనసాగించటానికీ, హైకోర్టు తీర్పుపై వ్యతిరేకంగా సుప్రీంకోర్టుకు అప్పీలు చేయమని ప్రభుత్వాన్ని కోరటానికీ, మురళీధరరావు కమిషన్ నివేదికను తిరస్కరించకుండా అమలు పరచమని డిమాండ్ చేయటానికి పరిషత్ నిర్ణయించుకున్నదని కూడా తెలిసింది. ఈ మేరకు ఆమోదించిన తీర్మానాలలో శ్రీ కృష్ణయ్యతో సహా 22 మంది కార్యవర్గ సభ్యులు సంతకాలు చేశారని తెలిసింది.

ఈసమావేశానికి సర్వశ్రీ క్యామ్‌సన్, శ్రీహరి, రవిప్రకాశ్‌లు హాజరవలేదని సమాచారం.

ఇదిలావుండగా అక్టోబర్ మొదటి వారంలో రాష్ట్రకార్యవర్గ సమావేశం జరుగుతుందని కూడ తెలిసింది.

విద్యను రాష్ట్ర జాబితాకు మార్చాలి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, సెప్టెంబర్ 13:

విద్యను ఉమ్మడి జాబితాలోనుంచి రాష్ట్ర జాబితాలోకి మార్చాలని నిన్న ఇక్కడ జరిగిన వివిధ రాష్ట్రాల విద్యా మంత్రుల సమావేశం కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది.

ఈ మేరకు పశ్చిమ బెంగాల్ విద్యా మంత్రి ప్రతిపాదించిన తీర్మానాన్ని సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది.

విద్యారాష్ట్రాల జాబితాలోనే ఉండాలని కొఠారి కమిషన్ కూడా సూచించిందని తీర్మానంలో పేర్కొన్నారు. సమావేశం నిన్న ఆమోదించిన ఆరు తీర్మానాలను ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు నేడు పత్రికలకు విడుదల చేశారు.

మాతృభాషలోనే విద్యాబోధన జరగా పత్రికలకు నూటికి నూడు శాతం సబ్సిడీ లవి తమిళనాడు విద్యామంత్రి శ్రీ వి. ఆరంగనాయగం ప్రతిపాదించిన మరో తీర్మానాన్ని సమావేశం ఆమోదించింది.

అన్ని నవోదయ పాఠశాలల్లోనూ ప్రాంతీయ భాషలోనే విద్యాబోధన జరగాలని, ప్రాంతీయభాషలను సమానంగా అభివృద్ధిచేయడానికి కేంద్రం, తగు విధంగా సహకరించాలని కూడా విజ్ఞప్తి చేశారు.

"ఇండియన్ ఎడ్యుకేషన్ సర్వీస్"ను కొత్తగా ప్రారంభించాలని, కొత్తగా చేస్తున్న అలోచనకు కేంద్రం స్పష్టత చెప్పాలని ఈ సర్వసభ్య విద్యా రంగంలో కేంద్రీకరణ జరుగుతుందని కర్ణాటక విద్యామంత్రి శ్రీ మంజునాథ్ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సమావేశం ఆమోదించింది.

ఎన్.సి.సి, ఎన్.ఎస్.ఎస్, ఇతర క్రీడా వ్యక్తం చేశారని శ్రీ ముద్దు కృష్ణమ నాయుడు తెలిపారు.

ఇవ్వాలని కోరుతూ అండమాన్ నికోబార్ దీవుల విద్యాశాఖ కౌన్సిలర్ శ్రీ కె. కంద స్వామి ఇంకో తీర్మానం ప్రతిపాదించారు. నూతన విద్యావిధానానికి వనరుల సమీకరణపై నిక్కచ్చి విద్యామంత్రి శ్రీ కె.ఎన్. ఉప్పురేటి తీర్మానం ప్రతిపాదించారు.

విద్యపై పెట్టుబడిని అభివృద్ధిపై చేసే ఖర్చుగా పరిగణిస్తూ కేంద్ర ప్రభుత్వం విధానం నిర్ణయం చేయాలని విద్యాసంస్థలకు మౌళిక సదుపాయాలు కల్పించడానికి జీవిత భీమా సంస్థ, వాణిజ్య బ్యాంకులు ఉదారంగా ఆర్థిక సహాయం అందించాలని సమావేశం కోరింది.

ఆదాయం పన్ను, ఎక్సైజ్ పన్నుపై విద్యా సెస్సును విధిస్తే బాగుంటుందనే అభిప్రాయాన్ని కూడా సమావేశంలో వ్యక్తం చేశారని శ్రీ ముద్దు కృష్ణమ నాయుడు తెలిపారు.

పంజాబ్‌కు సిక్కుల వలస దేశ సమైక్యతకు ప్రమాదకరం: బర్నాలా

జైపూర్, సెప్టెంబర్ 13:

పంజాబ్‌కు యితర రాష్ట్రాల నుండి సిక్కులు వలసరావడం పట్ల పంజాబ్ ముఖ్య మంత్రి శ్రీ బర్నాలా ఆందోళనను వెల్లడించాడు.

వివిధ రాష్ట్రాల ప్రజలు, ప్రభుత్వాలు అక్కడి సిక్కులు పంజాబ్‌కు తిరిగి వెళ్ళిపోకుండా తగిన వాతావరణాన్ని కల్పించాలని ఆయనకోరాడు. పంజాబ్‌కు సిక్కుల వలస దేశ సమైక్యత, పరుగ్రహలకు తీవ్రముప్పు తెచ్చిపెడుతోందని ఆయన అన్నాడు.

ఈవలస 'ఖలిస్తాన్' వాదులకు తోడ్పడుతోందని శ్రీ బర్నాలా యిక్కడ ఒక సభలో మాట్లాడుతూ అన్నాడు. పంజాబ్ నుండి యితర రాష్ట్రాలకు మైనారిటీల వలస ఆగిందన్నాడు. వెళ్ళిపోయిన కుటుంబాలు తిరిగి వస్తే వాటికి పూర్తి రక్షణ కల్పిస్తామన్నాడు.

స్వర్ణదేవాలయంపై సైనిక చర్య సందర్భంగా అరెస్టు చేసి జోధ్‌పూర్ జైలులో వుంచిన వారిని వెంటనే విడుదల చేయాలని, వారిలో తీవ్రవాదు లెవరైనా వున్నారేమో కేంద్ర ప్రభుత్వం గుర్తించి వారికి న్యాయస్థానాల్లో విచారించాలని శ్రీ బర్నాలా అన్నాడు.

పంజాబ్‌లో పరిస్థితి మెరుగయిందని, త్వరలో మరింతగా మెరుగవుతుందని ఆయన అన్నాడు. గురుదాస్‌పూర్, అమృతసర్ జిల్లాలలో కూడా పరిస్థితి మెరుగవుతోందన్నాడు.

నాణ్యతకు జాతీయ ఉద్యమం అత్యవసరం

హైదరాబాద్, సెప్టెంబర్ 13:

పారిశ్రామిక ఉత్పత్తుల పెరుగుదలకు గాను పరిశ్రమలలో నాణ్యతా స్పృహ కలిగించే జాతీయ ఉద్యమం ప్రారంభించవలసిన అవసరం వుందని స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు శ్రీ వి. కృష్ణమూర్తి అన్నాడు. క్వాలిటీసర్కిల్ ఫోరం ఆఫ్ ఇండియా రాష్ట్ర చాప్టర్ సభ్యుల సమావేశంలో ఆయన ప్రసంగించాడు.

విస్తృత పెట్టుబడి, శ్రమ శక్తులకు అనుగుణంగా ఉత్పత్తులు లేవని ఆయన వివరాల వ్యక్తం చేశాడు. పారిశ్రామిక దేశాలతో పోటీ పడాలంటే ప్రతి పారిశ్రామిక వేత్త తమ ఉత్పత్తుల నాణ్యతను ప్రశ్నించుకోవాలని ఆయన అన్నాడు.

ప్రభుత్వం కల్పిస్తున్న రక్షణలవల్ల మన పరిశ్రమల పని నాణ్యత మెరుగు పడలేదని ఆయన అన్నాడు. ప్రారంభోపన్యాసం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రామారావు ఆ జీవితంలోని అన్ని రంగాలలో 'నాణ్యత' వుండాలని అన్నాడు.

వైద్య హత్యలో జిందాపాత్ర సుస్పష్టం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 13:

జనరల్ వైద్య, లలిత్ మకెన్, ఆర్జున్‌దాస్‌ల హత్యలో ప్రముఖ తీవ్రవాది హరిజిందర్ సింగ్ అనే జిందాకు ఇచ్చితంగా సంబంధం వుందని సీబీయిడ పోలీసు అధికారులు చెప్పారు.

జనరల్ వైద్య హత్యతో సంబంధం వుందన్న అరోపణపై ఇద్దరు అనుమానితులు సుఖదేవ్ సింగ్, నిర్మల్ సింగ్ అనుబోలీసు అధికారులు ప్రశ్నిస్తున్నారు.



ప్రేక్షకులతో ప్రదర్శింపబడుచున్నది.
సూపర్‌స్టార్ కృష్ణ నటించిన గొప్ప రాజకీయ సంచలన చిత్రం

శుభవార్త
అతి త్వరలో ఆంధ్రపత్రిక హైదరాబాదు ఎడిషన్ పూర్తి 'ఆఫ్ సెట్' ముద్రణతో వెలువడబోతుందని తెలుపడానికి సంతోషిస్తున్నాము.
పాఠకులు, ఏజంట్లు, ప్రకటన కర్తలు ఎప్పటి వలె సహకరించవలసినదిగా కోరుతున్నాము.

దర్శకత్వం: పుచ్చలపల్లి సుందరయ్య, నిర్మాత: జి. ఆదిశేషగిరిరావు, సంగీతం: జి. హనుమంతరావు
కిశోర్ 11-00 2-15 6-00 9-00
ఆరాధన 11-00 2-00 6-00 9-00
రాజేశ్వర్ 2-15 6-00 9-00
అమరావతి 11-00 2-00 6-00 9-00
రాధిక కాప్రా 11-45 3-00 6-45 9-45
సత్యం 3-00 6-45 9-45
శ్రీదేవి కోఠీ 6-45 9-45
కోణార్క్ ఎ/సి దిల్‌సుక్‌నగర్ 12-00 3-00 6-45 9-45
రాజాడీలక్స్
వెంకటేశ్వర (పటాన్‌చెరువు) 10-30 2-30 6-00 9-00
గీత రామచంద్రాపురం 11-15 3-15 6-45 9-45
సూర్య అబిడ్స్ 11-00 (ఉదయం ఆట)
సత్యం & వెంకటేశ్వర అమ్మం
సునీల్ & జెమిని ఎ/సి వరంగల్
అశోక్ హనుమకొండ
విజయ విజయవాడ
వెంకటేశ్వర కరీంనగర్
— వజ్రాలయా స్టుడియోస్-ద్వారా విడుదల

డిపార్ట్‌మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ, కన్‌స్ట్రక్షన్ & సర్వీసెస్ గ్రూపు

టెండరు నోటీసు

నెం. Q.11/3/86-87.
తేది. 20-8-86.

చీఫ్ ఇంజనీర్, సివిల్ ఇంజనీరింగ్ డివిజన్, కన్‌స్ట్రక్షన్ అండ్ సర్వీసెస్ గ్రూప్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ, ప్రాజెక్టుభవన్, వి. ఎన్. పి. మార్గ్, బొంబాయి 400094 వారిచే 8-10-1986 నాడు మ॥ 2-30 గం॥ వరకు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. ఈ క్రింది పాటికొరకు టెండర్లు ఆహ్వానింపబడినవి. కాంట్రాక్టర్లనుండి సీనియర్ అడ్మినిస్ట్రేటివ్ అండ్ అకౌంట్సు ఆఫీసర్, అటామిక్ మినరల్స్ డివిజన్, వేగంపేట, హైదరాబాదు-16 వారిచే అందుకోబడి ఆదేరోజు మ॥ 3 గంటలకు తెరవబడును. హైదరాబాద్‌లోని వేగంపేట వద్ద ఏ. ఎం. డి. హౌసింగ్‌నకు గాను. పైపు I (ఏ) మరియు పైపు II (బి) లకు చెందిన 16 ప్లాటుల నిర్మాణమునకు సివిల్, ఏ. హెచ్. మరియు ఎలక్ట్రికల్ పనులు. అంచనా ఖరీదు రు. 14,47,000 దరావత్తు సొమ్ము రు. 20,000 పని పూర్తి చేయుటకు కాలం 12 నెలలు. టెండరు పత్రములను 16-9-1986 నుండి 6-10-1986 వాటివరకు ప్రాతఃమూలకంగా దరఖాస్తు పెట్టుకొని దానితోపాటు సి.పి.డబ్ల్యు.డి ఎం.ఇ.ఎస్, రైల్వేలు, రాష్ట్రపిడబ్ల్యుడి లయందు తగిన తరగతిలోనుండి రిజిస్టరై నట్లు విదర్శనం. గత అయిదు ఏండ్ల కాలంలో తమచే నిర్వహింపబడిన బిల్డింగు పంటి తరహా పనులనుబట్టి. తమ యిటీవలి ఇన్‌కంటాక్స్ క్లియరెన్సు సర్టిఫికేటుతో పర్మనెంట్ నెంబరు తెలియజేస్తూ సీనియర్ అడ్మినిస్ట్రేటివ్ అండ్ అకౌంట్సు ఆఫీసర్, అటామిక్ మినరల్ డివిజన్, వేగంపేట, హైద్రాబాద్-16 వారి కార్యాలయంనుండి పొందవచ్చును టెండరు డాక్యుమెంట్ల ఖరీదు తిరిగి యివ్వబడదు. టెండర్లు స్వయంగా తీసుకువచ్చినట్లయితే రు. 150 లను నగదుగా చెల్లింపవలెను. లేదా పోస్టుద్వారా పొందగోరినట్లయితే రు. 170 లను అకౌంట్సు ఆఫీసర్, వి. ఇ. డి. సి అండ్ ఎస్ గ్రూప్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ, బొంబాయివారి పేర్న తీసికొన్న పోస్టల్ ఆర్డరుద్వారా చెల్లింపవలెను.

davp 645 (225) 86

EDUCATIONAL

ఆర్‌ఎంపిడాక్టరు/ఫార్మాసిస్టు/డెంటిస్టకంటి గైడెన్స్ BAMS. BIAM-DHMS. రిజిస్ట్రేషను(కవరుపంపండి) Cosmos Rama Mkt, New Delhi-110067

డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్, ఆంధ్రప్రదేశ్ సర్కిల్, హైదరాబాద్

టెండర్ నోటీసు

చిన్న తరహ పుస్తకాలు / పుస్తకాలు (Brochures / Books) ను ముద్రించుటకుగాను సీలువేసిన టెండర్లు డివ్యూటీ జనరల్ మేనేజర్, టెలికామ్ (అడ్మినిస్ట్రేషన్)O/o జి.ఎం. టెలికామ్, ఏ.పి. హైదరాబాద్-500001 వారిచే కోరబడి, 22-9-86న మ॥ 3-30 గంటలకు తెరవబడును. దరావత్తుసొమ్ము క్రింద రూ. 500/- (అయిదు వందలు మాత్రలు) లకు అక్కౌంట్సు ఆఫీసర్ సైవాన్స్)O/o జి.ఎం. టెలికామ్, ఏ.పి. హైదరాబాద్ వారినుండి పొందిన రసీదు రూపంలో టెండరుతోపాటు పంపవలెను. టెండరు ఫారం అసిస్టెంట్ డైరెక్టర్ (జనరల్)O/o జి.ఎం. టెలికామ్ ఏ.పి. హైదరాబాద్ వారినుండి ఏ పనిరోజునైనా ఆఫీసు పనివేళల్లో పొందవచ్చును. ఈ పనిలో చిన్న తరహ పుస్తకాలు మరియు పుస్తకాల పని కేరియుంటుంది. వివరాలు టెండరు ఫారం నందు చూడవచ్చును. అంగీకరించబడిన టెండరు దాదాపు రు. 5000/- (అయిదు వేల రూపాయలు మాత్రం) ను కపిన సెక్యూరిటీ డిపాజిట్లు క్రింద చెల్లింపవలెను. ఇది పని యొక్క పరిమాణంను బట్టి మారుతుంది. ఏకారణం తెలియజేయకుండా ఏదైన టెండర్లను అంగీకరించుటకు లేదా అన్ని టెండర్లను తిరస్కరించుటకు యీ క్రింది సంతకం దాడు అధికారం కల్గి వున్నాడు. టెండర్లు అందుకొనుట ఆఖరు తేది. 22-9-86 నాడు మ॥ 3 గం॥.

సం. జె. బాలకృష్ణ,
డివ్యూటీ జనరల్ మానేజర్ టెలికామ్,
(అడ్మినిస్ట్రేషన్)
O/o జి. ఎం. టెలికామ్,
హైదరాబాద్-500001.

వివాహం

వధూవరుల వివరములకు సంప్రదించండి ఆదుర్దోదయ ఇన్‌ఫర్మేషన్, శివాజీపాలెం, రోడు నెం. 9-6-72, పెదవాల్తేరు పోస్టు విశాఖపట్నం.

EDUCATIONAL

Do. RMP/Pharmacist/Dentist other courses. Send Envelope CAREER ASSOCIATES, F-184, Lado Sarai, New Delhi-110030

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
అటవీ శాఖ

టెండరు నోటీసు

ఈ క్రింద తెలుపబడిన వివరములు గల పాలిథీన్ సంచుల తయారీ కొరకు రిజిష్టరు చేయబడిన తయారీదారులనుండి సీలువేయబడిన టెండర్లుకోరబడుచున్నవి.

వివరములు

1. 4" × 7" × 150 G – 2 మెట్రిక్ టన్నులు
2. 5" × 9" × 200 G – 4 మెట్రిక్ టన్నులు

సంచుల తయారీకి కావలసిన పాలిథిన్ గుళికలు డిపార్ట్‌మెంటువారిచే సరఫరా చేయబడును. టెండరు దరఖాస్తు మరియు టెండరు నియమములు పొందుటకై రు. 5 డిమాండు డ్రాఫ్టుద్వారా ఈకార్యాలయమునకు దరఖాస్తు చేయవలయును. టెండరు ఫారములు 16-9-86 నుండి 23-9-86 వరకు కార్యాలయము పని చేయు వేళలలో పొందవలయును. పూర్తి చేసిన టెండరు ఫారములు ది 25-9-86 నగలు 2 గంటల వరకు స్వీకరించి వాటిని అదే రోజు 3 గం॥లకు తెరవబడును.

కె. ఎస్. భార్గవ
అటవీ మండలాధికారి, మెదక్

తెలుగు సమాచారం
R.O. No. 2965/Ad.1/C2/86

వినాయక ఉత్సవ వేదిక దగ్ధం

హైదరాబాదు, సెప్టెంబరు 13: యాకుత్‌పురా నియోజక వర్గంలోని బ్రాహ్మణవాడి బస్తీలో గురువారం తెల్లవారుజామున 6 గంటలకు విద్యుత్తు సరఫరాలో ఏర్పడిన లోపంవల్ల భారీ ఎత్తున చెలరేగిన మంటలలో వినాయక ఉత్సవ వేదిక, ఇతర అలంకారణ మొత్తం కాలి బూడిద అయిపోయినాయి. సుమారు ఎనిమిది వేల రూపాయలు నష్టం వాటిల్లినట్లు గుడిపూజారి కృష్ణ తెలిపాడు.

బుధవారం రాత్రి నుండి గురువారం తెల్లవారుజామువరకు భజన, సాంస్కృతిక కార్యక్రమాలు జరుపుకొని ప్రజలు ఇంటికి వెళ్ళిన తరువాత అక్కడి షామియానాలో నల్లగుడి యువకులు నిద్రిస్తుండగా ఈ ప్రమాదం జరిగినది. ప్రమాదం జరిగిన వెంటనే యువకులు లేచి అదుపు బయటికి పరిగెత్తి కావలాడుతున్న పోలీసులకు, ఎలక్ట్రిషియన్‌కు తెలిపారు. అప్పటికే మంటలు పెద్దఎత్తున రావడంతో తడకలతో అల్లిన షామియానాలు, బొంగులు, కరెంటు తీగలు దారాపు మూడువేల 'సీరీస్' బల్బులు కాలిపోయాయని స్థానికులు తెలిపారు. ప్రమాదం సంభవించిందన్న సమాచారం అందగానే మంటల నార్పడానికి ఫైర్-ఇంజన్ అక్కడికి చేరుకుంది. అయినా ప్రయోజనం లేకపోయింది.

విద్యుత్‌సరఫరాలో ఏర్పడిన లోపం వల్ల చెలరేగిన మంటలలో వినాయకుని చుట్టుఉన్న షామియానా అలంకారణంతా కాలిపోయినా, వినాయకునికి మాత్రం ఎటువంటి నష్టంవటిల్లలేదని, ప్రమాదం జరిగిన సమయంలో షామియానాలో నిద్రిస్తున్న యువకులకు ఎటువంటి ప్రమాదం సంభవించకపోవడం విశేషంగా అవినాయక దేవుని కృపవల్ల మేము క్షేమంగా ఉన్నామని ఆ యువకులు విలేఖరితో చెప్పారు. (కం)

సభా సంఘం సమావేశం

హైదరాబాద్, సెప్టెంబరు 13: పద్మాలయ స్టూడియో వ్యవహారానికి చెందిన సభా సంఘం తన తదుపరి సమావేశాన్ని సెప్టెంబరు 22వ తేదీ సాయంత్రం 3 గం॥లకు శాసనసభ భవనంలోని కమిటీ రూంలో నిర్వహిస్తుంది.

హైకోర్టు సెలవులో మార్పు

హైదరాబాద్, సెప్టెంబర్ 13: మొహరం సందర్భంగా సెప్టెంబరు 15వ తేదీ సోమవారంకు బదులు సెప్టెంబరు 16వ తేదీ మంగళవారం హైకోర్టుకు సెలవు దినంగా హైకోర్టు రిజిస్ట్రారు ఒక నోటిఫికేషన్‌లో తెలియజేశారు. ఈ సందర్భంగా సెప్టెంబరు 15వ తేదీ హైకోర్టుకు ఇచ్చిన సెలవుగా ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

మొహరం సెలవు

సెప్టెంబరు 15వ తేదీన మొహరం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త, ఉపలోకాయుక్త ఆఫీసులు సెలవుదినంగా పాటిస్తాయని జాయింట్ రిజిస్ట్రారు బి.కటారి తెలిపారు. సెప్టెంబరు 16వ తేదీ మంగళవారం ఈ ఆఫీసులు పనిచేస్తాయి.

సర్ సి. రామలింగారెడ్డి కళాశాల, ఏలూరు
పోస్ట్-గ్రాడ్యుయేట్ కోర్సులు

(1) ఎం. ఎ. పొలిటిక్స్, (2) ఎం. ఎ. ఎకనామిక్స్, (3) ఎం.ఎ. బి. ఆర్. అండ్ పి. ఏం., (4) ఎం. బి. ఎ. మరియు (5) ఎం. కామ్. కోర్సులలో ప్రవేశమునకు కళాశాల కార్యాలయమునకు రు. 15/- లు నగదుగా చెల్లించి లేదా రు. 15/- క్రిన్సిపాల్, సర్.సి.ఆర్. కాలేజి, ఏలూరు వారిపేర్న డిమాండ్ డ్రాఫ్టును మరియు స్వంత విదుసామాల కవరును తపర్చి తేది 16-9-86 నుండి కళాశాల కార్యాలయము నుండి పారములు పొందవచ్చును. పోస్టలు ఆర్డర్లు మరియు మని ఆర్డర్లు అంగీకరించబడవు.

పర్టిపై చేయబడిన సూచనల స్టేట్‌మెంట్లు మరియు సర్టిఫికేట్లు ప్రిన్సిపాల్‌గారికి తేది 30-9-1986వ గాని, ఆ లోపుగా గాని అందునట్లు పంపవలెను.

(సం) వి. కృష్ణాజీరావు.
ప్రిన్సిపాల్.

తేది 10-9-1986

వ్యవసాయ మార్కెటు కమిటి కార్యాలయం
మిర్యాలగూడ (జిల్లా: నల్లగొండ)

నెం. యం. వి. యం. జి./అకౌంట్సు29/86-87 తేది. 6-9-86

టెండరు నోటీసు

ఇందుమూలముగా తెలియపరుచునది ఏమనగా, 1985-87 సంవత్సరము నకు కావలసిన ఎలక్ట్రికల్ వస్తువులు సప్లయిచేయుటకుగాను టెండరు షెడ్యూలు గురించి దరఖాస్తులు తేది. 18-9-1986 నాడు మధ్యాహ్నము గం. 3.00 లకు తీసుకొనబడును. సీలు టెండర్లు తేది. 22-9-86 మధ్యాహ్నము గం. 3.00ల వరకు తీసుకొనబడును. తదుపరి వచ్చిన సీల్డు టెండర్లు స్వీకరింపబడవు అదే రోజు టెండర్లు సాయంత్రం గం. 4.00 లకు తెరువబడును. టెండరుదారు లేక వారి తరపున అధికారము పొందినవాడు గాని అట్టి సమయములో హాజరు ఉండవచ్చును. దరావత్తు క్రింద బ్యాంకు డ్రాఫ్టుగాని నగదు రూపేణగాని ప్రత్యేకశ్రేణి కార్యదర్శి వ్యవసాయ మార్కెటు కమిటి మిర్యాలగూడ పేరున చెల్లింపబడయును. టెండరును ఏ కారణము లేకుండ అంగీకరించుటగాని రద్దు పరచుటకు గాని అధికారము చైర్మన్ గారికి హక్కు కలిగియుండును.

క్ర.సం.	వస్తువు పేరు	విలువ	దరావత్తు సొమ్ము	టెండరు షెడ్యూలు ధర ఒక్కింటికి
1)	ఎలక్ట్రికల్ వస్తువులు	రు. 11,000	275-00	15-00

పూర్తి వివరములు కార్యాలయము పనిచేయు సమయములో అడిగి తెలుసుకొనవలయును.

చైర్మన్,
వ్యవసాయ మార్కెటు కమిటి, మిర్యాలగూడ.

Andhra Pradesh State Electricity Board

కొత్తగూడెం థర్మల్ స్టేషన్
టెండరు నోటీసు 6/86-87

ఎల్లందుకుంటి నెలిపివిస్. పాల్వంచవరకు రోడ్డుద్వారా "బొగ్గు రవాణా చేయుటకు" గాను సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

స్పెసిఫికేషన్ నెం. CE/KTPS/Tech/A1/6/86-87

పని పేరు : గనిలోని బొగ్గును ఎల్లందుకుంటి కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ 'బి' కోల్ యార్డునకు రోడ్డుద్వారా రవాణా చేయుట. లోడింగ్, అన్‌లోడింగ్‌తో సహా సుమారు దూరం 55 కి॥మీటర్లు.

టెండర్ల స్పెసిఫికేషన్ల వారికి అందు తేది: 17-9-86నాడు సా॥ 4గం॥ వరకు
టెండర్లు చేరుటకు ఆఖరు తేది : 26-9-1986నాడు మ॥ 12 గం॥
టెండర్లు తెరువబడు తేది : 26-9-1986నాడు సా॥ 4 గం॥
అంచనా మొత్తం : రు. 8,00,000-00
చెల్లింపవలసిన దరావతు : రు. 12,000-00
టెండరు స్పెసిఫికేషన్ ఖరీదు : రు. 125/-
పని పూర్తికి వ్యవధి : 20 రోజులు

టెండరు స్పెసిఫికేషనను చీఫ్ ఇంజనీర్/కెటిపిఎస్ (సైటు) కార్యాలయం నుండి అన్ని పనిరోజులలో ఉ॥ 10.30 గం॥ నుండి సా॥ 5 గం॥ వరకు పొందవచ్చును.

టెండరు ఫారం ఖరీదును సీనియర్ అకౌంట్సు ఆఫీసర్/కెటిపిఎస్, పాల్వంచ-507115 పేర్న డిమాండు డ్రాఫ్టుద్వారా చెల్లించాలి.

చీఫ్ ఇంజనీర్ కెటిపిఎస్,
పాల్వంచ

తెలుగు సమాచారము Ro. EB/306/Adll/C4/86
APSEB/PRO/GS5(4)/418/86-1

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

సూపరింటెండింగ్ ఇంజనీర్‌వారి కార్యాలయము, పంచాయతీరాజ్.
1-10-242, అశోక్‌నగర్, హైదరాబాద్, ఆం.ప్ర.

చిట్ టెండరు నోటీసు

నెం. HD 2/14/86-87 తేది : 29-8-86

ఈ క్రింద గల పనులను చేయుటకై సీలువేసిన టెండర్లు యీ క్రింది సంతకందారునిచే హెచ్ నం. 1-10-242 అశోక్‌నగర్, హైదరాబాదునందు గల తమ కార్యాలయంలో 30-9-1986 నాడు సా. 3.15 గం॥ వరకు కోరబడుచున్నవి. పనుల వివరాలు యీ క్రింద యివ్వబడినవి.

క్రమ సంఖ్య	పని పేరు	టెండరు షెడ్యూలు ఖరీదు రూ	అమ్మకం పన్ను రూ	టెండరుతో చెల్లింపవలసిన 1½% దరావత్తు సొమ్ము రూ	ఒప్పందం సమయంలో చెల్లింపవలసిన 1% దరావత్తు రూ	పనిని పూర్తి చేయు కాలం	టెండరు షెడ్యూలు అందుకోవుటకు ఆఖరు తేది	టెండర్ షెడ్యూళ్ళు తెరవబడు తేది	టెండర్ షెడ్యూళ్ళు దరఖాస్తు చేయు విధానం	టెండర్ షెడ్యూళ్ళు అందుకోవుట మరియు టెండరు అమ్మకపు ఆఫీసర్
1	2	3	4	5	6	7	8	9	10	11	12
1)	రంగారెడ్డి జిల్లా, హయత్‌నగర్ పంచాయతీ సమితి, మల్లాపూర్ గ్రామం నందు 3,00,000 లీటర్ల కెపాసిటీగల ఆర్.సి.సి. వంప్ నిర్మాణం (అంచనా ఖరీదు రు. 1.20 లక్షలు)	150	6.75	1800	1200	ఎర్. ఎస్. 6 నెలలు	24-9-86	26-9-86 మరియు 27-9-86	జి.వో. ఎం.ఎస్. నం. 521 పి.డబ్ల్యు.డి తేది. 10-12-84 లేదా జి.వో.ఎం.ఎస్. నం. 1077 పి.డబ్ల్యు.డి తేది. 10-7-67 ప్రకారం రిజిస్టరైన IV తరగతి	ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పంచాయతీరాజ్ హైదరాబాద్
2)	రంగారెడ్డి జిల్లా, రాజేంద్రనగర్ పంచాయతీ సమితి, వర్సింగి గ్రామంలోని రెసిడెన్షియల్ స్కూలు మరియు దాని దార్శిటరీ బ్లాకులకు ఎలక్ట్రికల్ విగింపులు ఏర్పాటు చేయుట (అంచనా ఖరీదు రు. 1.15 లక్షలు)	-డిటో-	-డిటో-	1725	1150	-డిటో- 4 నెలలు	-డిటో-	-డిటో-	-డిటో-	జి.వో.ఎం.ఎస్. నం. 521 పి.డబ్ల్యు.డి తేది. 10-12-84 లేదా జి.వో.ఎం.ఎస్. నం. 1077 పి.డబ్ల్యు.డి తేది. 10-7-67 ప్రకారం రిజిస్టరైన I వ తరగతి ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్లు	-డిటో-
3)	రంగారెడ్డి జిల్లా, వర్గి పంచాయతీ సమితి, కామిరెడ్డిపల్లి గ్రామం వద్ద (ARWS క్రింద) పి.డబ్ల్యు.ఎస్. పథకంనకు వోపెన్ బావి నిర్మాణం అంచనా ఖరీదు రు. 1.80 లక్షలు	-డిటో-	-డిటో-	2700	1800	-డిటో- 6 నెలలు	-డిటో-	-డిటో-	-డిటో-	జి.వో.ఎస్.నం. 521 పి.డబ్ల్యు.డి. తేది. 10-12-84 లేదా జి.వో.ఎం.ఎస్. 1077 పి.డబ్ల్యు.డి. తేది. 10-7-86 ప్రకారం రిజిస్టరైన IV వ తరగతి	ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్. పంచాయతీరాజ్ చేవెళ్ళ
4)	ఏం ఎస్ పి-పబ్-పర్కు: నల్గొండ జిల్లా పెద్దవూర పంచాయతీ సమితి, త్రిపురారం నుండి పుట్కదం వరకు రోడ్డునకు తంతరపేయుట, అంచనా ఖరీదు రు. 1.935 లక్షలు	-డిటో-	-డిటో-	2910	1935	-డిటో-	-డిటో-	-డిటో-	-డిటో-	-డిటో-	ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పంచాయతీరాజ్, మిర్యాలగూడ

టెండరు పరతులు మరియు కాంట్రాక్టు నిబంధనలు మరియు అమ్మకం పన్నును చెల్లింపవలసిన హెడ్ ఆఫ్ అక్కౌంటు వివరాలు, టెండరు షెడ్యూలు ఖరీదు, చెల్లింపవల్సిన దరావత్తు సొమ్ము వగయిరా సమాచారమును ప్రతిపనికి ఎదురుగా 12 వ కాలంలో చూపిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పంచాయతీరాజ్ నుండి తెలుసుకొనవచ్చును.

[సం] డి. భాస్కరరావు,
సూపరింటెండింగ్ ఇంజనీర్, పి.ఆర్. హైద్రాబాద్.

తెలుగుసమాచారం RO. No. 2894/Ad I/C2/86

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు

No. C/CIOI/F/Ice/Cream/KZJ/86
తేది : 1-9-86

కాజీపేట రైల్వేస్టేషన్ వద్ద డిపార్ట్‌మెంటల్ క్యాంటీన్ యూనిట్ ద్వారా అమ్మకానికి పేరుపొందిన బ్రాండ్‌లకు చెందిన ఐస్‌క్రీమును ఒక సంవత్సరం పాటు క్రమేణ సర్వత్రపైన సరఫరా చేయుటకు తయారుదారులనుండి సీలువేసిన టెండర్లు డివిజనల్ రైల్వే మానేజర్ (కమర్షియల్), దక్షిణమధ్య రైల్వే, సికింద్రాబాద్ వారిచే కోరబడుచున్నవి.

ఒక సంవత్సరానికి కాంట్రాక్టు నిడిన మొదటి రు. 75000/- డివిజనల్ క్యాషియర్ (సే) దక్షిణ మధ్య రైల్వే సికిందరాబాద్ వారికి చెల్లింపవలసిన దరావత్తు సొమ్ము రూ. 2000/-

1) టెండర్ ఫారములు జారీచేయుటకు ఆఖరు తేది 25 సెప్టెంబర్ 1986 గురువారం మ॥ 12 గం॥ వరకు
2) డివిజనల్ క్యాషియర్ (సే), దక్షిణ రైల్వే, సికింద్రాబాద్ వారికి దరావత్తు సొమ్ము డిపాజిట్ చేయవలసిన ఆఖరు తేది: 25-9-86 మ॥ 1 గం॥ వరకు
3) టెండర్లు దాఖలు పర్చవలసిన ఆఖరు తేది: 26-9-86 నాడు మ॥ 1గం॥
4) టెండరు తెరవబడు తేది మరియు సమయం: 26-9-86 నాడు మ॥ 3:30 గంటలకు

టెండరు ఫారములు (జిరాక్సు చేయబడవు మరియు అరిదు తిరిగి యివ్వబడదు) ఒకటికి రూ. 10/-లను డివిజనల్ క్యాషియర్ (సే), దక్షిణ రైల్వే, సికింద్రాబాద్ చెల్లించి డివిజనల్ కమర్షియల్ మానేజరింటెండెంట్ (క్యాటరింగ్) దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్-500371 వారి కార్యాలయంనుండి టెండరు ఫారములు పొందవచ్చును. టెండరు ఫారములు పొందు నిమిత్తం డివిజనల్ క్యాషియర్ (సే), దక్షిణమధ్యరైల్వే సికింద్రాబాద్ వారిచే వారి చేయబడిన సగదు రసీదును దాఖలు పర్చవలెను. వివరమైన సమాచారం టెండరు ఫారంలో పరవరా చేయబడే టెండరు డాక్యుమెంట్లలో చూడవచ్చును.

డివిజనల్ రైల్వే మానేజర్ (బిల్డి)
సికింద్రాబాద్

PUB 308/86-87

బీరం అంకాల్‌రెడ్డి జూనియర్ కళాశాల
పర్లపాడు-516359 ప్రొద్దుటూరు (తా)
కడప జిల్లా

పై కళాశాలలో ఈ క్రింది ఉద్యోగాలకు దరఖాస్తులు 25-9-86 లోగా అందునట్లు. కళాశాల సెక్రటరీ & కరస్పాండెంట్ పేర పంపవలెను దరఖాస్తులతోపాటు వారి అన్ని సర్టిఫికెట్లకు సరియైన నకళ్లు, తమ స్వంత చిరునామాతో స్టాంపులు అతికించిన కవరు జతపరచి పంపవలెను. దరఖాస్తు 'కాపీ' కడప జిల్లా విద్యాశాఖాధికారికి కూడ పై తేదీలోగా అందునట్లు పంపవలెను. గడువు తరువాత వచ్చిన దరఖాస్తులు గాని, అసంపూర్తిగా వున్న దరఖాస్తులుగాని విచారించబడును. అనుభవస్థులకు పూర్వానుభవమున్న వారికి ప్రాధాన్యత యివ్వబడును

1) గ్రాడ్యుయేట్ లైబ్రేరియన్ : 1 పోస్టు
అర్హతలు : గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయంనుండి పట్టభద్రులు, మరియు బి.యల్. యస్‌స్పి పాస్ అయి, 50శాతం మార్కులుండవలెను. ఈ పోస్టుకు అన్ని కులముల వారినుండి దరఖాస్తులు కోరడమైనది.
2) జూనియర్ అసిస్టెంట్ : 1 పోస్టు
అర్హతలు : S.S.C. పాస్ అయి వుండవలెను. (దరఖాస్తులు అన్ని కులముల వారినుండి కోరడమైనది)
3) రికార్డ్ అసిస్టెంట్ : 1 పోస్టు
అర్హతలు : కనీసము S.S.C. పాస్ అయివుండాలి, (దరఖాస్తులు "షెడ్యూల్డు" కులముకు చెందిన అభ్యర్థులనుండి కోరడమైనది)
4) అటెండర్లు : 2 పోస్టులు
(ఇందు ఒక పోస్టుకు షెడ్యూల్డు కులములకు చెందిన అభ్యర్థులనుండి కోరడమైనది)
అర్హతలు : S.S.C. పరీక్షకు హాజరై వుండవలెను.
5) కంటిజెంట్ స్టాఫ్ : స్వీపర్ పోస్టు : 1 పోస్టు
అర్హతలు : కనీసం 5వ తరగతి పాస్ అయివుండవలెను. (షెడ్యూల్డ్ కులముల అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరడమైనది)

బి. వి. రామారెడ్డి
సెక్రటరీ & కరస్పాండెంట్
బీరం అంకాల్‌రెడ్డి జూ॥ కాలేజి, పర్లపాడు-516359

నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజన్సీ-హైదరాబాదు
(డిపార్టుమెంట్ ఆఫ్ స్పేస్, భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో గల స్వయం ప్రతిపత్తి గల సంస్థ)

టెండరు నోటీసు

నెం. NRSA/CMU/50/86-87

ఈ క్రింది పనులకు గాను సివిడబ్ల్యుడి, ఎంఇఎస్, రైల్వేలు, రాష్ట్ర పిడబ్ల్యుడి వగైరాలు నందు తగిన తరగతి మరియు అపైన రిజిస్టరయిన కాంట్రాక్టర్లనుండి మరియు ప్రభుత్వ సంస్థలలో ఇటువంటి స్థాయి మరియు స్వభావం గల పనులు నిర్వహించిన లేదా నిర్వహిస్తున్న వారినుండి సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

పనిపేరు : బాలానగర్, ఎన్ఆర్ఎస్‌సినందుగల Spot ప్రాజెక్టు భవనము నకు గాను లోపలి పైరింగ్, లైట్ ఫిటింగ్‌లు బిగింపు, ఎంబి స్విచ్ బోర్డులు సెటప్‌చేయుట వగైరా ఏర్పాటు చేయుట.

మొదటి విలువ రూ : 1,91,000
పనిపూర్తికి కాలం : 7 నెలలు
దరావత్తు సొమ్ము : 4775

వరతులు మరియు టెండరు డాక్యుమెంట్లను కన్‌స్ట్రక్షన్ ఇంజనీర్, కన్‌స్ట్రక్షన్ & మెయిన్‌టెనెన్స్ యూనిట్ నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజన్సీ, బాలానగర్, హైదరాబాద్ నుండి 22-9-86 నుండి 3-10-86 వరకు ఉ. 10 గం॥ నుండి మ॥ 4-00 వరకు పొందవచ్చును. టెండరు డాక్యుమెంట్లతోగాను పెట్టు ఒకటికి రూ. 100/- వంతున డిమాండు డ్రాఫ్టును నేషనల్ రిమోట్ సెన్సింగు ఏజన్సీ బాలానగర్ పేర్న పొంది, చెల్లించి పొందవచ్చును. ఇటువంటి తరహా పనులు నిర్వహించినట్లు రుజువును మరియు తగిన తరగతి మరియు ఆపైన రిజిస్టరయినట్లు సర్టిఫికెట్ దాఖలు పర్చి మాత్రమే టెండర్లు జారీ చేయబడును. టెండర్లు తేది 6-10-86 మ॥ 3 గం॥ వరకు అందుకొనండి. అదేరోజు 3.30 నుండి టెండరు తెరుచు సమయంలో హాజరైన టెండరు దారుల సమక్షంలో తెరువబడును. దరావత్తు సొమ్ము క్రింద రూ. 4775 లను డి/డి/పే ఆర్డరు రూపంలో టెండరు షెడ్యూలులో నిర్దేశించినట్లు పొంది టెండరుతో పాటు జతపర్చి పంపవలెను, లేని పక్షంలో టెండర్లు తిరస్కరించబడును.

కన్‌స్ట్రక్షన్ ఇంజనీర్,
కన్‌స్ట్రక్షన్ & మెయిన్‌టెనెన్స్ యూనిట్
నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజన్సీ
బాలానగర్, హైద్రాబాద్-500037

టెండరు నోటిఫికేషన్
నెం. ఏన్.ఆర్.ఎస్.ఎ.సి. 39/86

సాహిత్య మాసపత్రిక

"భారతి" చదవండి

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము

రహదారులు భవనముల శాఖ

ఆర్ అండ్ బి మెకానికల్ సూపరింటెండింగ్ ఇంజనీరు వారికార్యాలయము

విజయవాడ - 520 010

టెండర్ నోటీసు

నెం. 4/86-87 తేది: 1-9-86

పూర్తి చేసిన టెండరు, స్వీకరించు తేది. 8-10-1986 మధ్యాహ్నము 3-00 గంటలవరకు ఈ దిగువ చూపబడిన పనిని నిర్వహించుటకు గుర్తింపు పొందిన సంస్థలనుండి సీలుచేసిన టెండర్లు, రహదారులు మరియు భవనముల శాఖ, విజయవాడ మెకానికల్ సూపరింటెండింగు ఇంజనీర్ వారిచే 8-10-86 తేది, మధ్యాహ్నము 3-30 గంటలకు భారతీయ కాలమానము ప్రకారము తెరవబడును. టెండరు షెడ్యూలు తదితర సంబంధిత పత్రములపైన తెలుపబడిన కార్యాలయమునుండి కార్యాలయము పనిచేయు వేళలో 25-9-86 నుండి 2[illegible]-9-86 వరకు పొందవచ్చును. అట్టు పొందుటకుగాను డ్యాంకు డ్రాఫ్టుద్వారా కాని, భారతీయ తపాలా ద్వారా కాని 882 పబ్లిక్ వర్క్స్ రెమిటెన్సు 3 అండ్ రెమిటెన్సెస్ అను పద్దుకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఆర్ అండ్ బి) మెకానికల్ డివిజన్, విజయవాడ-10 వారి పేరుకు జమపడునట్లుగా చెల్లింపవలెను. టెండరు పత్రములోదాటు పైన తెలుపబడిన డ్యాంకు డ్రాఫ్టుగాని, భారతీయ తపాలాగాని తప్పనిసరిగా జతచేసి (ఆర్ అండ్ బి) మెకానికల్ సూపరింటెండింగ్ ఇంజనీర్, విజయవాడ-10 వారికి పంపింతవలెను. జతచేసిన మొత్తము ఎట్టి పరిస్థితులలోను తిరిగి వాపసు ఇవ్వబడదు. పోస్టుద్వారా పంపించు టెండరు పత్రములు అలక్ష్యముగా చేరినను, అసలు చేరకున్నను, ఈ కార్యాలయము బాధ్యత వహించదు. ఏకారణము తెలుపకుండ ఏదైనా టెండరుగాని అన్ని టెండర్లుగాని నిరాకరించుటకు విజయవాడ (ఆర్ అండ్ బి) మెకానికల్ సూపరింటెండింగు ఇంజనీరుగారు అధికారము కలిగియున్నారు. దరఖాస్తు పత్రములు స్వీకరించుటకు ఆఖరు తేది. 20-9-1986.

వరుస నెం.	పని వివరము	సంఖ్య	టెండరు పత్రము ధర రు.లు	ప్రదేశము ధరావత్తు	డ్యాంకు డ్రాఫ్టు ద్వారాగాని భారతీయ తపాలాద్వారాగాని మొత్తము పత్రముల అడిగిన జమచేయవలసిన వారి పేరు.
1)	రోడ్డురోలరు రివటడుచేయు 6 టన్నుల కొత్త 3 లేక 4 సిలిండర్ల డీజిల్ ఇంజను కొనుట (రవన్ లేక కిర్లోస్కర్ లేక పెర్కిన్)	65	5,200		ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఆర్ అండ్ బి) మెకానికల్ డివిజన్, విజయవాడ.

సం. వెంకటేశ్వర్లు,
కార్యనిర్వాహక ఇంజనీరు [ర.భ.] తరువున
యాంత్రిక మండలము, విజయవాడ.

తెలుగు పమాదారం CIPR No. 2912/Adl/C2/86

"బాలరంజని" మాసపత్రిక తప్పక చదవండి

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము

భూసేకరణ ప్రకటన

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరుచిన కర్నూలు జిల్లా, బనగానపల్లె బంగ్లా దగ్గరవున్న మండలం రామసముద్రము గ్రామములో ఉన్న భూమి ప్రజాహిత కార్యాలకు అంటే పి. కు పి. బడిన, అర్థికముగ పి. బడిన తరగతులవారి బంగ్లాస్థలముల నిమిత్తం అవసరమయినట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భావించి వచ్చు 1892, భూసేకరణ (పునరావాస చట్టం) 1983 లో 9 వ చట్టం మరియు 1984 లో 68 వ చట్టం ద్వారా సవరించిన కరణం ఉండే 1894 భూసేకరణ చట్టంలోని 4 వ నిబంధన (1) వ ఉప నిబంధనలోని నిబంధనల మేరకు ఆ విషయం గురించి అందుకు వచ్చిన నివేదిక నిమిత్తం ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమయింది. ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు చట్టంలోని 4 వ నిబంధన (2) వ ఉప నిబంధన ద్వారా అర్హమైన అధికారులను నియోగించేందుకు మండల రెవిన్యూ అధికారి, బనగానపల్లెకు ఆయన నిర్బంధికి, పనికారికి ఇందుమూలంగా అధికారమిస్తున్నారు.

ఆ చట్టములోని 3 వ నిబంధన (సి) ఉప నిబంధన క్రింద ఆంధ్రప్రదేశ్ గవర్నరు గారు మండల రెవిన్యూ అధికారి బనగానపల్లె ఆ ఉద్యోగులోని 5-ఎ నిబంధన క్రింద కలెక్టరు కర్తవ్యాలను నిర్వర్తించేందుకు ఇందుమూలముగా ఆదేశిస్తున్నారు.

షెడ్యూలు

జిల్లా: కర్నూలు మండలము: బనగానపల్లె గ్రామము: రామసముద్రము

సర్వే నెంబరు	భూమియొక్క వివరణ	భూమియొక్క యజమాని లేక ఆక్రమణదారుని పేరు	తీసుకొన్న విస్తీర్ణము	బంజరు లేక వ్యవసాయ యోగ్యం
1	2	3	4	5
ఆ.డి. 552/2		1) రామాంజనేయులు 2) మోహుద్దీన్ 3) దస్తగిరి 4) పంజన్న 5) జాహీరాబాషా	3-47	
ఆ.డి. 553		రామాంజనేయులు	1-98	
			మొత్తం 5-45 ఎకరములు	

జి. సత్యనారాయణ
జిల్లా కలెక్టరు
(సాం. పం) కర్నూలు

తెలుగు పమాదారం Ro. No. 2925/Ad-1/C2/86

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad. M. Editor: S. Radha Krishna, Phones: 236992, 235867.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము

భూ సేకరణ పునరావాస చట్టము

సెక్షన్ 4 (1) మరియు చట్టము 6 క్రింద భూములకు

ప్రభుత్వ మెమో నెం. 741/Ir.VIII-2/83-1 ఇర్రిగేషన్ అండ్ కమాండ్ ఏరియా డెవెలప్‌మెంటుశాఖ తేది: 14-8-86

భూసేకరణ చట్టము సెక్షన్ 4 (1) మరియు చట్టము 6 క్రింద ప్రభుత్వము ఆమోదించబడిన జి. ఓ. ఆర్. టి. నెం. 983 ఇర్రిగేషన్ మరియు పవర్ (Ir. VIII-2) తేది: 24-8-82 మరియు ప్రభుత్వముచే ముద్రింపబడిన గజిట్టు నెం. 416 తేది: 25-11-82 పేజి. నెం. 1 మరియు ప్రభుత్వమెమో నెం. 1425/Ir.VIII-2 81-I&P తేది: 24-8-82 మరియు ముద్రించబడిన గజిట్టు నెం. 416 తేది: 25-11-82 పేజి నెం. 21 క్రింద దాఖలా షెడ్యూలు భూములు ప్రజోపయోగ కార్యమగు అనగా బాలమ్మవాగు మత్తడి అడ్డము కట్టుటకు మోస్రా గ్రామము నర్సిమండలము నిజామాబాదు జిల్లా, ఈ క్రింది సవరణ జారిచేయబడినది

షెడ్యూలు టు డియస్. డి. డి.

ఫర్		రీడ్	
843/1	0-09 గుం. కుష్కిహాల్‌తరి	843/2/4	1-09 కుష్కిహాల్‌తరి
844/1	0-01 గు. కుష్కిహాల్‌తరి	844/2	0-05 "

(సం) యం. డి. ఇక్రముద్దీన్ వహాజ్
ఎక్స్ అఫిషియో డిప్యూటి సెక్రటరీ టు గవర్నమెంట్

తెలుగు పమాదారం Ro. No. 2951/Ad1/C2/86

పవ కవితా పక్ష పత్రిక కలువబాల తప్పక చదవండి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

భూసేకరణ నోటిఫికేషన్

సవరణ ప్రతిపాదన

గవర్నమెంటు మెమో నంబర్: 1543/ఇరిగేషన్ వి2/86-1 తేది. 26-7-86

1923 వ సంవత్సరము భూసేకరణ చట్టము సెక్షను 4(1) మరియు 6 నిబంధనల మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము తన జి. ఓ ఆర్. టి. నంబర్: 1014 ఇరిగేషన్ తేది: 24-9-84 మరియు ప్రభుత్వ మెమో నంబర్ 2159-ఇరిగేషన్ వి2/84-1 తేది 24-9-86 క్రమాము ఆమోదించి తేది: 21-3-85 క్రత్యేక సంచిక భాగము పేజీ నెం. 5 మరియు 6 యిన్యూ నెం. 154 గల ఆంధ్రప్రదేశ్ రాజపత్రములో ప్రచురింపబడిన ప్రతిపాదనలకు సవరణల క్రింద ఉదహరించిన విధముగా ప్రతిపాదించబడినది.

జిల్లా: మహబూబ్‌నగర్ తాలూకా: మహబూబ్‌నగర్ గ్రామము: ఏనుగొండ

కొరకు

జమీ పట్టా స.నెం. 194	విస్తీర్ణం	ఎ. 0-03 గుం.	
చదువుము			
జమీ పట్టా స.నెం. 194	విస్తీర్ణం	2-00	

(సం) టి. ప్రభాకరశాస్త్రి
ప్రభుత్వ కార్యదర్శి.

తెలుగు పమాదారం Ro. No. 2932/Adl/C2/86

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రకటన

కలెక్టర్: మహబూబ్‌నగర్ ప్రొసిడింగ్స్ నెం. A5/10271/85 తేది 29-12-85

దిగువ షెడ్యూలులో ఉదహరించబడిన భూమి మహబూబ్‌నగర్ జిల్లా కొల్లాపూర్ మండలము బార్దియాల్ గ్రామములో ఉన్నటువంటివి ప్రజోపయోగ కార్యములకు అనగా మార్కెట్టుయార్డు కొరకు 1923, భూసేకరణచట్టం క్రింద పనిచేయబడ్డ యానమ్మంచికి తెలియజేయడమైనది. ఆంధ్రప్రదేశ్ గవర్నరు గారు ఇందు నిమిత్తం రెవిన్యూ డివిజనల్ అధికారి/సబ్ కలెక్టర్ గిద్దాలు గారిని వారి నిర్బంధిని, పరదు చట్టం, సెక్షన్ 4(1)లో చెప్పబడ్డ అధికారాలను వినియోగించుటకు అధికారమిచ్చియున్నారు.

చట్టములోని 17వ సెక్షన్ 4వ ఉపసెక్షన్ క్రింద ఇదివరలో జరుగు విషయమైన దృష్ట్యా చట్టంలోని సెక్షన్ 5-ఎ వ నిబంధనలు దీనికి వర్తించవని ఆంధ్రప్రదేశ్ గవర్నరు గారు నిర్దేశించుచున్నారు.

షెడ్యూలు

జిల్లా: మహబూబ్‌నగర్ మండలము: కొల్లాపూర్ గ్రామము: బార్దియాల్

సం.నం.	భూమి పట్టాదారుని పేరు	అనుభవదారుని పేరు	భూమి విస్తీర్ణము సాగు లేక బీడు
తుల్కి పట్టా స.నెం 258		1) పూరి జగదీశ్వర్‌కుమార్ 2) పి. నారాయణ 3) పి. బుచ్చయ్య	ఎ-గుం॥ 7-39
259		1) ఎం. వరదరాజులు 2) ఎం. సత్యనారాయణ 3) ఎం. వెంకటస్వామి 4) ఎం. రామచంద్రరాజు 5) ఎం. బాలయ్య 6) ఎం. లక్ష్మినర్సు 7) ఎం. నాగేంద్రం 8) ఎం. రంగమ్మ	5-01

(సం) కలక్టర్
మహబూబ్‌నగర్

తెలుగు పమాదారం Ro. No. 2936/Adl/C2/86

ఇంజనీరింగ్ విభాగం తరలింపుపై విమర్శ

అనంతపురం, సెప్టెంబరు 13:

తుంగభద్ర ప్రాజెక్టు ఆయకట్టు అభివృద్ధి సంస్థకు చెందిన అనంతపురం ఇంజనీరింగ్ విభాగాన్ని ధర్మవరం కాలువ పథకానికి తరలించినందుకు ఆయకట్టు అభివృద్ధి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎం. కె. గోపాలరావు నిరసన ప్రకటించారు. ఆయకట్టు అభివృద్ధి పథకాల అమలుకు ప్రపంచ బ్యాంకు అందిస్తున్న రుణ సహాయం లక్ష్యాన్ని ఇంజనీరింగు విభాగం తరలింపు దెబ్బ గోర్డరి పెట్టుగా పరిణమిస్తుందన్నారు. దాదాపు వంద మంది లస్కర్లు, పేస్త్రీలకు యిందువల్ల పని లేకుండా పోయిందన్నారు.

కర్నూలు ఇంజనీరింగు విభాగాన్ని కూడా యితర పనులకు మళ్లిస్తున్నారని వెలువడుతున్న వార్తలు తమకు మరింత దిగ్భ్రాంతి కలిగించాయని శ్రీ గోపాలరావు వ్యాఖ్యానించారు. ఆయకట్టు అభివృద్ధికి నిర్దేశించిన ఇంజనీరింగు విభాగాల తరలింపు వల్ల అభివృద్ధి కుంటుపడుతుందని ఆయన హెచ్చరించారు

ఆయకట్టు అభివృద్ధి సంస్థకు సర్వాధికారాలకై వినతి

తుంగభద్ర ప్రాజెక్టు ఆయకట్టు అభివృద్ధి సంస్థకు కాలువ నీటి పంపిణీ అధికారం దఖలు పరచాలని శ్రీ గోపాలరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కాలువలోకి నీరు వదిలే పనిని, నిర్వహణను నీటి పారుదల శాఖకు అప్పగించి ఆయకట్టు అభివృద్ధి సంస్థను నీరు సక్రమంగా పంపిణీ చేయాలని కోరడం విస్తారంగా వుందన్నారు. పారుదల కాని తమ యిష్ట ప్రకారం కాలువకు నీరు వదిలితే తాము సక్రమ పంపిణీ బాధ్యత నిర్వహించడం కుదరదన్నారు. కాబట్టి ఆయకట్టు నీరు, పేయార్లిన పంటలు, చివరకు శిష్టూ వనూలు బాధ్యతలు కూడా తమకు అప్పగించాలని అడుగు కోరారు.

'ధనియాలపై అమ్మకం పన్ను ఎత్తి వేయాలి'

ధనియాల మీద అమ్మకం పన్నును ఎత్తి వేయాలని జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. రామచంద్ర రావు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం ధనియాల మీద 13.3 శాతం అమ్మకం విధించింది. వ్యవసాయోత్పత్తులలో దేనికీ యింత పెద్ద మొత్తంలో పన్ను విధించలేదు. రాయలసీమలో ముఖ్యంగా అనంతపురం నల్లరేగడి భూములలో ధనియాలు పండిస్తారు. ఈ పంట 70 రోజులలో చేతికి అందుతుంది. వర్షాలు తక్కువ కురిసే ప్రాంతంలోనే ఈ పంట వేస్తారు. తడవు కాట కాలతో సతమతమవుతూ నీటి వసతులు లేని ప్రాంతాల రైతులు ధనియాలు పండించి కొద్దోగొప్పో పండించి లాభ పడుతున్నారు. ఈ కారణంగా ధనియాలు మీద అమ్మకం పన్నును రద్దు చేసి తడవు రక్కసినికోరల్లో యిరుక్కున్న రైతులకు తోడ్పడాలని శ్రీ రామచంద్ర రావు కోరారు.

కారు ఢీ కొని బాలిక మృతి

కదిరి, సెప్టెంబరు 13:

ఓబుళ దేవరచెరువు మండలం మహమ్మదాబాదు క్రాసింగ్‌వద్ద కారు ఢీకొని ఎనిమిది సంవత్సరాల బాలిక మృతిచెందింది. గోరంట్ల నుండి కదిరికి వస్తున్న కారు, రోడ్డు ప్రక్కన నిలబడి వున్న బాలికను వేగంగా వచ్చి ఢీకొట్టడంతో ఆమె అక్కడికక్కడే మరణించింది.

ఓబుళ దేవరచెరువు సబ్‌ఇన్స్పెక్టర్ శ్రీ ఎస్. కృష్ణమూర్తి కేసు రిజిస్టరు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కారు డ్రైవరును అరెస్టు చేశారు. (సం)

ఉత్తమ ఉపాధ్యాయుడు మాణిక్యరావు

ఆలేరు, సెప్టెంబరు 13:

నల్లగొండ జిల్లాస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడుగా ఎన్నికైన ఆలేరు జి. ఎస్.బి. హైస్కూలు టీచరు శ్రీ బి. మాణిక్యరావును ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సన్మానించారు. జిల్లాకలెక్టరు శ్రీ వి. వి. సత్యనారాయణ అయనకు శాలువ కప్పి, ప్రశంసాపత్రం, రజత పతకం అందజేశారు.

శ్రీ మాణిక్యరావు గత 19 ఏళ్లుగా విద్యార్థుల విద్యాస్థాయిని పెంచేందుకు పట్టుదలగా కృషి చేస్తూ ఉత్తమ బోధకుడుగా గుర్తింపు పొందాడు. పమాజ సేవా కార్యక్రమాలలో కూడా ఈయనకు ఆసక్తిమెండు.

హత్యకేసు దర్యాప్తు

అనంతపురం, సెప్టెంబరు 13:

ఇక్కడి పాతవూడు త్రివేణి టాకీసు సమీపంలో కత్తిపోట్లవల్ల తనిపోయిన యువకుని ఉదంతంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సైకిల్ మీద వెడుతూ ఒక అబ్బాయికి ఢీకొట్టినందుకు ప్రతీకారంగా ఆ ప్రాంతం లో కొందరు ఈ హత్యకావికి తలపడి నట్లు వార్తలు పొక్కాయి.

లైసెన్సు లేని వీడియో క్యాసెట్ల స్వాధీనం

హిందూపురం, సెప్టెంబరు 13:

సబ్‌ఇన్స్పెక్టర్లు శ్రీ వద్యుద్ బాషా, శ్రీ రాజేంద్రన్‌లు పట్టణం లోని రెండు బుండ్లమీద ఆకస్మికంగా దాడులు జరిపి లైసెన్సులేని 166 వీడియో క్యాసెట్లను స్వాధీనం చేసుకున్నారు. వాటిలోమూడు బ్లూఫిల్మ్‌లు కూడా వున్నట్లు తెలిసింది. ఈ సందర్భంగా రామకృష్ణ, మట్టాశివ ప్రసాదులను అరెస్టుచేసి రిమాండుకు పంపారు. పెనుకొండ ఏ ఎస్పీ శ్రీ సత్యేంద్ర ప్రతిహస్త దాడులను పర్యవేక్షించారు.

హిందూపురంలో "రాయలసీమ రచయితల చరిత్ర-4వ సంపుటి" ఆవిష్కరణ సభలో కవిభూషణ, కవితిలక శ్రీకల్లూరు అహోబలరావును సన్మానిస్తున్న రోటరీ క్లబ్బు అధ్యక్షుడు కె. ఏ. ప్రభాకర్

హిందూపురం ప్రాంతంలో పరిశ్రమలు

హిందూపురం, సెప్టెంబరు 13:

కరువుకు నిలయమైన హిందూపురం ప్రాంతంలో పారిశ్రామికాభివృద్ధి గణనీయంగా జరుగుటకు స్థానిక ప్రజలు హస్తం వ్యక్తం చేస్తున్నారు. వివిధ పరిశ్రమలను స్థాపించడానికి పలువురు ప్రోత్సాహక పారిశ్రామిక వేత్తలు ముందుకు వచ్చి దరఖాస్తు చేస్తున్నారు. అనేక పరిశ్రమలు భవన నిర్మాణాలు పూర్తి చేసుకొని ఉత్పత్తికి సిద్ధంగావున్నాయి.

పూర్తిగా ఎగుమతికి ఉద్దేశించినరిబ్బన్ నిట్స్‌రిలింగుయూనిట్ మార్చి నెలాఖరుకు ఉత్పత్తిని ప్రారంభిస్తుంది స్వామి కోన్‌బిల్డర్స్ ఎం. బి. స్మెల్టర్స్, మహర్షి అలాయ్స్ హనుమాన్ వైర్స్. బిల్‌సిస్టమ్ తిరువతి స్టైయల్స్‌మన్నగురపరిశ్రమలుశీఘ్రగతిన ఉత్పత్తికి సిద్ధమవుతున్నాయి. కరువుకు జాలేక సలప పోతున్న యువకులకు ఈపరిశ్రమలు కల్పవృక్షాలు కాగలవని ప్రజలు సంతోషిస్తున్నారు.

రక్షిత మంచినీటి పథకం

హిందుపురం పంచాయతి సమితిలోని పూలేరు గ్రామంలో రు.రెండు లక్షల వ్యయంతో రక్షిత మంచినీటి పథకం ప్రారంభించారు. గ్రామంచుట్టూ పెద్దబండ పొర్వుండటంతో పంచాయతీ సమితి నీళ్ళు చిన గొట్టపుబావులు విడిచి యోగము యాయి.

న్యూహౌసింగ్ కాలనికి నీటిసరఫరా విస్తరించ చేయాలని కాలనీ వాసులు కోరారు. అరవై ఇళ్ళు వున్న యీకాలనీ వీధిదీపాలు ఏర్పాటు చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. గోరంట్లనుండి పూలేరుమీదుగా కాదికొండ వరకు రోడ్డు వేసి ఈప్రాంతప్రజలకు ప్రయాణ, రవాణా సౌకర్యాలు కల్పించాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు.

కల్లూరులో గ్రంథాలయం

గుత్తి, సెప్టెంబర్ 13:

కల్లూరు ఆర్.యస్.లో శ్రీ కానం శెట్టిరాధాకృష్ణయ్యశకుంతలమ్మ జ్ఞాపకార్థం నిర్మించిన గ్రామీణ గ్రంథాలయ భవనాన్ని జిల్లా కలెక్టర్ శ్రీ బి.వి. సుబ్బారావు ప్రారంభించారు. గ్రంథాలయాలు విజ్ఞాన నిలయాలని, కొద్దిపాటిగా విద్యనభ్యసించిన గ్రామీణులు గ్రంథాలయాల ద్వారా తమ విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చునని ఆయన సూచించారు, కేంద్ర ప్రభుత్వం మానవ వనరుల అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా సాంకేతిక విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నదని అందులో బైస్రీలను అభివృద్ధి చేయటం ఒక భాగమని ఆయన పేర్కొన్నారు. ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీ కె. రాధాకృష్ణయ్య సమాజానికి అధ్యక్షత వహిస్తూ గ్రంథాలయాల ద్వారా విద్యను మరింత అభివృద్ధి చేసుకోవచ్చునని సూచించారు. జిల్లా పౌర సంబంధ శాఖాధికారి శ్రీ యస్. సూర్యనారాయణ శెట్టి వందనాభివాదాలు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ సి.హెచ్. శ్రీరామమూర్తి, జిల్లాపరిషత్ డి.డి.ఓ. శ్రీ జి. కొండయ్య, శ్రీ కె. రామప్రసాద్ ప్రసంగించారు.

గ్రంథాలయాభివృద్ధికి అందరూ సహకరించాలని మాజీశాసనసభ్యుడు శ్రీ కె. సి. శ్రీరంగయ్య శెట్టి చేసిన విజ్ఞప్తి మేరకు అక్కడ చేరిన వారు అక్కడికక్కడే నాలుగువేల రూపాయలు విరాళాలు ప్రకటించారు. శ్రీ ఎ. కుప్పన్న కృతజ్ఞతలు తెలిపారు.

విద్యామందిరం ప్రారంభం

మానవత్వపు విలువలను పెంచి మనిషి మనిషిగా బ్రతకటానికి విద్య అవసరమని విద్యలోని శ్రేయస్సుకు ఉపయోగపడేటట్లు వుండాలని అనంతపురం జిల్లా కలెక్టరు శ్రీ బి.వి. సుబ్బారావు పామిడిలో జరిగిన సరస్వతి విద్యామందిర ప్రారంభోత్సవ సభలో అన్నారు. శ్రీ కట్టూరు నారాయణ రావు భార్య శ్రీమతి సుశీలమ్మ రెండు లక్షల రూపాయలు విలువచేసే సరస్వతీ విద్యా మందిరాన్ని నిర్మించి యిచ్చారు ఆ భవనాన్ని కలెక్టర్ ప్రారంభించారు.

విద్యా పీఠ పంచాలన సభ్యుడు శ్రీ కె. రాధాకృష్ణయ్య సభకు అధ్యక్షత వహిస్తూ హిందూ ధర్మం, సంస్కృతి, క్రమ క్షీణ కలిగిన విద్యనేటి సమాజానికి అవసరమని, ఆ అవసరాన్ని ఈ పాఠశాల తీరుస్తుందని అన్నారు. సరస్వతీ శిశుమందిర స్థాపన 1968లో నిర్మల్‌లో ప్రారంభమై నేడు రాష్ట్రమంతటా విస్తరించిందని, ఈ సంస్థ ఆధ్వర్యంలో నేడు 167 ప్రాథమిక పాఠశాలలు, 80 మధ్యమిక పాఠశాలలు, 18 ఉన్నత పాఠశాలలు, ఆరు అవాస విద్యాలయాలు నడుస్తున్నాయని సరస్వతీ విద్యాపీఠం కార్యదర్శి శ్రీ కె.వి. సత్యనారాయణ తెలిపారు.

ఈ సందర్భంలో శ్రీమతి సిట్టూరు సుశీలమ్మ వారి కుమార్తెను సన్మానించారు. లయన్ విశ్వం శ్రీ వసంతకుమార్ రాజును, కలెక్టర్ శ్రీ కె. రామప్రసాద్‌ను సన్మానించారు. శ్రీ యస్. ప్రభాకర్‌కృతజ్ఞతలు తెలిపారు. (సం)

న్యూఢిల్లీ, సెప్టెంబరు 13.

శ్రీ టి.సి.ఎస్. బాబ్లాను హైకోర్టు శాశ్వతాధిక ప్రధాన న్యాయమూర్తి మాత్రమే నియమించినందుకు నిరసనగా ఢిల్లీహైకోర్టు న్యాయవాదులు 18రోజులుగా జరపుతున్న సమ్మెను విరమిస్తున్నారు.

YELLOW DEXTRIN & GUM POWDER
రెడి స్టాకు లభించును
సంప్రదించండి.
Sreevatsa Chemicals & Drugs (P) Ltd.
43, Lakshmi Talkies Road,
Madras-600030
Phone No. 167136

శుభవార్త

శ్రీలు, పురుషులు, మీరేదైనా వ్యాధితో దీర్ఘకాలమునుండి బాధపడుచున్నారా, లేక వ్యాధి అర్థం కాలేదా. లేక వ్యాధి తిరగబడుచున్నదా వెంటనే డాక్టరు N. S. రావును సంప్రదించండి. నాడీపరీక్షతో వ్యాధిని నిర్ణయించి వైద్యము చేయబడును. యోగ్యతా పత్రములు కలవు. వైద్యము పోస్టల్ ద్వారాకూడా చేయబడును.
సంప్రదించవలసిన స్థలము: రూం నెం. 1 జయలాడ్జి, ఆంధ్ర బ్యాంకు దగ్గర సుల్తాను బజారు, హైదరాబాద్ - 1 ఇంటివద్ద: ప్లాటు నెంబరు 471 జాబ్లీ హిల్స్, హైదరాబాదు. వేళలు: ఉ. 7 నుంచి 11 సా. 5 నుంచి 7

డా. పి. వి. కె. రావ్-సెక్స్‌స్పెసిలిస్ట్
వైద్య విద్వాన్ వైద్యాచార్య
హస్తప్రయోగం, అంగం చిన్నదగుట, నరములు బలహీనత సుఖవ్యాధులకు, పిచ్చి, మతిభ్రమలకు ఆయుర్వేద చికిత్స. పోస్టుద్వారా చికిత్సకలదు. స్వయంగా పరీక్షించి లాభాలు, మందులు ఇవ్వబడును. ఆయుర్వేద, ఇంజక్షన్లు, విద్యుచ్ఛక్తి పరికరములతో ప్రత్యేక చికిత్స.
రావూస్ క్లినిక్, టి. బి. రోడ్, తెనాలి.
Phodes : 3700 & 4010

స్థాపితం: 1980 ఫోను: ఆఫీసు: 296, యిల్లు 17
శ్రీ సంజయగాంధీ మెమోరియల్ I.T.I.
"త్వరపడండి-సీట్లు పరిమితం"
[మైనారిటీల కొరకైన ప్రత్యేక సంస్థ]
కోట సత్తెమ్మగుడిరోడ్డు, శంకరాపురం, నిడదవోలు
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వములచే గుర్తింపబడినది.
1986-87 సం॥రమునకు (1) ఫిట్టర్సుకోర్సు (2) డ్రాఫ్టుమన్ (సివిల్) కోర్సులకు అడ్మిషన్లు జరుగుచున్నవి. వెలతను యిక్కడనే జరుగును. ఫీజుకూడా అర్హులు.
యస్. సి, యస్. టి, బి. సి ల విద్యార్థులకు విద్యార్థినులకు వరదల కారణంగా పుచిత భోజన, వసతులు కల్పించబడినవి.
యీ సదవకాశము వినియోగించుకొనవలెను.
నిడదవోలు 10-9-86 | సెక్రటరీ & కరస్పాండెంటు.

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు: 1938–1972.

ఇతులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముం కెల్లన్
[మహాభారతము]

గంటల పంచాంగం

శ్రీ క్షయ నామ సం. భాద్రపద మాసము ఏకాదశి: ఆదివారం

1986వ సం. సెప్టెంబరు 14: ఆదివారం శు. ఏకాదశి: సా. 6–20, శ్రవణం: సా. 5–50. వర్జ్యం: రా. 9–37 మొదలు 11–08 వరకు.

1986వ సం. సెప్టెంబరు 15: సోమవారం శు. ద్వాదశి. ప. 3–17 శ్రవణం: సా. 4–33 వర్జ్యం: రా. 8–28 మొదలు 9–55 వరకు.

శ్రీ క్షయనామ సం. భాద్రపద మాసము ఏకాదశి 14–9–1986 ఆదివారం

లోతుగా పరిశీలించాలి

పంచాయతీరాజ్ కమిషనర్ శ్రీ ఎ.వి.ఎస్. రెడ్డి కొన్ని విమర్శలుచేసి వార్తలలో ప్రముఖంగా కనిపించారు. ఏ వ్యక్తి కయినా కొన్ని అభిప్రాయాలు ఉంటాయి. భారతదేశం వంటి దేశాలలో అభిప్రాయ ప్రకటనకి స్వేచ్ఛ ఉంటుంది. పాతకాలాలలో ఇప్పటిలాగ ప్రచారసాధనాలు లేకపోవచ్చు కాని అప్పుడు కూడా సామాన్య ప్రజలు తమ కష్టాలని చెప్పుకునేందుకు కొన్ని వేదికలు ఉండేవనుకుంటే తప్పులేదు. పాశ్చాత్యదేశాలలో విమర్శకి అడ్డంకులు లేవనే అనాలి. రష్యా మొదలయిన దేశాలలోని పత్రికలలో పరిపాలనకి సంబంధించిన అవకతవకలని విమర్శించే లేఖలు వగయిరా పడుతూఉంటాయి. రాజకీయ నాయకులనతగిన వారిని మాత్రం ఏమీ అనటానికి వీలు ఉండదు. ఇవన్నీ కాలక్రమంమీద అభివృద్ధి చెందిన సంప్రదాయాలు. భారతదేశంలో అన్నిరకాల విమర్శలూ వినవడుతూ, కనపడుతూ ఉంటాయి. శ్రీ రెడ్డి అన్న మాటలలో కొత్త ఏమీ లేదు. అయితే, ఆయన ఒక ఐ.ఎ.ఎస్.అధికారి కనుక నే ఆయన అన్న మాటలకి అంత ప్రచారం లభించింది. ఇక్కడ పెంపొందిన సంప్రదాయాల ప్రకారం పరిపాలనా యంత్రాంగంలో ఉన్న అధికారులు ముఖ్యమంత్రుల వేషాలు వగయిరాలని గురించి కూట్లాడటం వింతగానే ఉంటుంది.

శ్రీ రెడ్డి తమ విమర్శలద్వారా తమ పయిఅధికారికి కోపం తెప్పించి ఉండవచ్చు. పత్రికలని చదివేవారికీ, మరి కొందరికి ఆయన వినోదం కూడా కలిగిస్తున్నారని అంగీకరించాలి. కీ.శే. వింతామణి దేశ్‌ముఖ్, శ్రీ లక్ష్మీకాంత్ ఝా వంటి అధికారులు పయితం వ్యాఖ్యలు, విమర్శలు చేసినా పాటికి శ్రీ రెడ్డి మాటకి వచ్చిన ప్రచారం రాలేదు. వారి విమర్శలు కొన్ని పద్ధతుల ప్రకారం జరిగాయి, జరుగుతున్నాయి. ముఖ్యమంత్రులు ప్రధానమంత్రులని విమర్శించటంలేదా, అని శ్రీ రెడ్డి అడుగుతున్నారు. భారతదేశంలో చెలామణి అవుతున్న ప్రమాణాలని అనుసరించి రాజకీయవాదులు ఎన్నికలలో పాలుగొని, గెలిచి ముఖ్యమంత్రులు కాని ప్రధానమంత్రులు కాని కాగలుగుతున్నారు. పరీక్షలు రాసి లేదా కాలక్రమం మీద ఉన్నత అధికారపదవులు పొందే వారికి రాజకీయ నాయకులవలే మాట్లాడే హక్కు ఉంటుందన్న వాదం లోతుగా పరిశీలించతగినది. శ్రీ రెడ్డి ఈ విధంగానయినా కొత్త ఆలోచనలు రేకెత్తిస్తున్నారేమో తెలియటానికి కొంతకాలం పట్టవచ్చు.

ఆర్థిక వ్యవస్థ తీరు

వర్తమాన సంవత్సరంలో ఆర్థికవ్యవస్థ గత రెండు సంవత్సరాలలో కంటే మెరుగుగా ఉంటుందన్న ఆశాభావాన్ని రిజర్వుబ్యాంకు వార్షిక (1985 జూలై 1 నుంచి– 1986 జూన్ 30 వరకు) నివేదిక వ్యక్తంచేసింది. ఈ ఏడాది వర్షాలు ఇంతకు మునుపు రెండు సంవత్సరాలలో కంటే బాగా పడినందువల్ల 1986–87లో వ్యవసాయోత్పత్తి చెప్పుకోతగ్గంతగా పెరుగుతుందని అంచనా వేయబడింది. పరిశ్రమలపై పెట్టుబడులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం పెక్కు చర్యలు తీసుకున్నది: అయితే విద్యుదుత్పత్తివంటి అధో నిర్మాణ వ్యవసల పనితీరుపై పరిశ్రమల అభివృద్ధి ఆధారపడి ఉంటుందని నివేదిక సూచించింది. వ్యవసాయం, పరిశ్రమలు పత్వరాభివృద్ధి సాధించే అవకాశం కనిపిస్తూండటంతో 1986–87 లో జాతీయాదాయం పెరుగుదలరేటు కనీసం అయిదుశాతంఉండగలదని ఆశించటంలో తప్పులేదని నిపుణులు అంటున్నారు.

1981–82 నుంచి పరిశ్రమల అభివృద్ధిరేటు సుమారు ఆరుశాతం మేరకు ఉంటోంది. ఏడవ ప్రణాళికా కాలానికి నిర్ణయించుకున్న ఆదాయాభివృద్ధి రేటుని సాధించాలంటే ఇక మీదట పరిశ్రమలరంగంలో అభివృద్ధిరేటు ఎనిమిదిశాతానికి మించి సాధించవలసి వస్తుంది. వ్యవసాయోత్పత్తి పెరిగితే ఇందుకు దోహదం కలుగుతుందనటంలో సందేహం లేదు.

వ్యవసాయరంగంలో ప్రత్యేకించి ఆహారధాన్యాల ఉత్పత్తి విషయంలో బ్రహ్మాండమైన అభివృద్ధిని సాధించినమాట నిజమే అయినా, చమురుగింజలు వంటి కొన్నిరకాల పంటలు అవసరాలకు తగ్గట్టుగా పండించుకోలేక పోతున్నాము. ఈకారణంగా వంటనూనెలు, చక్కెరవంటి సరుకు దిగుమతికి వేలాది కోట్లు విలువ చేసే విదేశీమారక ద్రవ్యాన్ని వినియోగించవలసి వస్తోంది. ఈ లోటున్నుభర్తీచేసేందుకు పంటల విధానంలో సత్వరం మార్పులు చెయ్యాలి. అవసరమైతే ఇందుకు చట్టరీత్యా చర్యలుతీసుకొనటానికి వెనుకాడరాదు. పోతే ఆహారధాన్యాలు, రసాయనిక ఎరువులపై సబ్సిడీల భారం బాగా పెరిగిపోతోంది. 1980–81 లో వీటిపై రు. 1200 కోట్ల సబ్సిడీ ఇవ్వగా 1985–86లో ఈ ఖర్చు రు. 3700కోట్లకు పెరిగిందిట. సబ్సిడీల భారాన్ని ఎటు తిరిగి మోసేవారు ప్రజలే కాబట్టి, ప్రభుత్వం ఈ విషయంలో మరింత హేతుబద్ధంగా వ్యవహరించకతప్పదు.

వరదప్రాంతాలకు పంటలు

గోదావరి వరద ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించి, పరిశీలన జరిపిన అనంతరం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వ విద్యాలయం శాస్త్రజ్ఞులు లాం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా సంస్థ అసోసియేట్ డైరెక్టర్ డా॥ బి.వి. కుప్పారావు నేతృత్వంలో రూపొందించిన నివేదికలోని ప్రధాన అంశాలు యివి—

మొత్తం గోదావరి పరీవాహక ప్రాంతంలో మహారాష్ట్ర సుండి రాతోలు, నర్సాపూర్ వరకూ ఆగస్టు 10–13ల మధ్య కురిసిన భారీ వర్షాల ఫలితంగా చరిత్రలోనే ఎరుగని భారీ వరదలు. పంటల నష్టం, ఆస్తుల విధ్వంసం సంభవించింది. లక్షలాది ఎకరాలు జలమయమై దెబ్బతిన్నాయి.

గోదావరితోపాటు వాగులు, కాలువలు చెరువులు ఉప్పొంగిన రీతిలో పొంగాయి. గోదావరికి అడుచోట్ల కాలువలు వాగులకు అనేక చోట్ల గండ్లుపడి వీభత్స పరిస్థితులు నెలకొన్నాయి. తూర్పు గోదావరి జిల్లాలో మధ్య, తూర్పు డెల్టాలు ఏలూరు డివిజన్ లోని మెట్ట ప్రాంతాలుమినహా పశ్చిమ గోదావరి జిల్లా, కృష్ణాజిల్లాలోని గుడివాడ డివిజన్, గుంటూరు జిల్లాలోని తెనాలి డివిజన్, ఖమ్మం జిల్లాలోని బూర్గంపాడు మండలి కోలుకోలేని నష్టాలకు గురయ్యాయి.

గోదావరి జిల్లాలలో పొలాలలో 6 అడుగులు, ఊళ్ళలో 15 అడుగుల ఎత్తువరకూ నీరు రావడంతో అంతా సముద్రంవలే అయి ఎత్తుగా పెరిగే అరటి, చెరకు, కొబ్బరి వంటి పంటలు తప్ప కనిపించలేదు. సగంకు పైగా చెరకు 80 శాతం వరకూ అరటి, కంద, పెండలం, పసుపు, తమలపాకు తోటలు నష్టపోయాయి.

అయితేమెట్టప్రాంతాలలోతువర్షాల వలననే వరి నాట్లు పూర్తయ్యాయి. పొలాలలో ఏర్పడిన ఒర్రెలు మట్టి మేటలు తదుపరి కాలంలో మేలు తల్లిస్తుంది.

గోదావరికి, కాలువలు, చెరువులకట్టలు గండ్లు పడటంతో నేడ్యానికి అంతగా నీరు లభించని ప్రమాదం ఏర్పడింది. వెంటనే గండ్లను పూడ్చి అరిగిన నష్టం అంచనాలు పూర్తిచేసి, రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వం పూనుకోవాలి.

సెప్టెంబరు చివరకుగానీ నీరం దింపలేమని ప్రభుత్వం అంటున్నది. గోదావరి ప్రాంతాలలో లాభదాయకమైన ప్రధాన పంట దాళ్వాకు సాగుకు తగు నీటిని అందించాలి. నీటిలో 4 రోజులవరకూ మునిగిన వరి పాక్షికంగా. వారం రోజులకు పైగా మునిగిన వరి పూర్తిగా దెబ్బతిన్నట్లే.

జాగ్రత్తలు

మన వద్ద చలికాలానికి పూత, గింజపడితే తట్టుకోగల వంగడాలు లేవు. కావున గోదావరి డెల్టాలో సెప్టెంబరులో విత్తనాలు చల్లరాదు. భద్రాచలం ప్రాంతంలో ఒర్రెమట్టి బాగా మేటవేయడంతో దానిపైనవిత్తనాలు వేస్తే గట్టపడినప్పుడు నీరు లేని పక్షంలో పంట దెబ్బ తినగలదు. అందుచేత నీరు, తడి సదుపాయం లేకుండా విత్తనాలు వేయ కూడదు.

పశువులకు ప్రధాన ఆహారమైన వరిగడ్డి పూర్తిగా నష్టానికి గురయింది దాళ్వాపంట వచ్చే వరకూ వరి గడ్డి దొరకదు. వెంటనే పశు గ్రాసానికి స్వల్పకాలిక పంటలు వేయాలి. నవంబర్‌లోగా పందే గడ్డికి పనికి వచ్చే విల్లిపెసర, సజ్జ వంటి పంటలు, నీరు తేలికగా పోయే భూములలో జనుము వేయవచ్చు.

రైతులు పంటలతో పాటు విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పనిముట్లు అప్పు పొగొట్టు కొన్నారు. వారికి పొలం దున్నడం కూడా కష్టంకాగలదు. వారి వద్ద డబ్బులేదు. అప్పు దొరకదు. వారికి కావలసిన విత్తనాలు, ఎరువులు, బుణాలు పకాలంలో సమకూర్చాలి. ట్రాక్టర్లు, ఇతర యంత్రాలు సాగుకు అందుబాటులో ఉండేటట్లు చూడాలి.

పొలాలలో ఏదో ఒక పంట వేయకపోతే కలుపు ఉధృతంగా పెరిగే ప్రమాదమున్నది. నీరు నిల్వ వుండి జింకు లోపం, పొటాష్ కొరత ఏర్పడ వచ్చు. నవంబర్‌లో వ్యవసాయ పంటల సాగు ప్రారంభించేలోగా స్వల్పకాలిక పంటలు పశుగ్రాసానికి పనికి వచ్చేవి వేయవచ్చు.

గండ్లు పూడ్చడం పూర్తయి, వరద నీరు అంతా పోయిన తర్వాత లభ్యమయ్యే నీరునిబట్టి గానీ అచ్చి తంగా పంటల విధానం రూపొందింపలేమని శాస్త్రజ్ఞులు పేర్కొన్నారు.

తొలుత పాక్షికంగా దెబ్బతిన్న పంటలను రక్షించుకొనే స్వల్పకాలిక పద్ధతులు అనుసరించి, తదుపరి పంటలువేసే దీర్ఘకాలిక విధానాలను అనుసరించాలి.

అధనంగా ఎరువులు

వరదకు తట్టుకొని నిలబడినవరికి నష్టాన్నిబట్టి అదనంగా 25 నుండి 50 శాతం వరకూ ఎరువులు వేయాలి. నత్రజనితోపాటు ఎకరాకు 25 కిలోల పొటాష్ మ్యూరియేట్ కలిపి వరి రోజుల వ్యవధిలో రెండు పర్యాయాలుగా పిచికారీ చేయాలి.

పిలకలు తొడిగే సమయంలో ఎన్. పి. కె. ఎరువులను ఎకరాకు 60 కిలోల చొప్పున, తిరిగి వెన్ను వేసే సమయంలో నత్రజని, పొటాష్ వేయాలి. వరద ప్రాంతాలలో ఆకుముడత తెగులు, కాండం తొలిచే పురుగు వలన హాని, అగ్గి తెగులు కనిపెట్టి పత్యరమే తగు పస్యరక్షణ మందులను వాడాలి.

చెరుకు పంటకు వెంటనే ఆకు రాల్చి ఇదకట్టి ఎకరాకు 100 కిలోల యూరియా, 50 కిలోల పొటాష్ మ్యూరియేటు కలిపి చెట్ల ప్రక్కనే గండివేసి వేయాలి. అరటి తోటలలో బాగా దెబ్బతిన్న మొక్కలను పెంచడం కన్నా అదనంగా ఎకరాకు 2.5 బస్తాల యూరియా, 2 బస్తాల పొటాష్ వేసి పక్కనే వచ్చే పిలకలను పెంచడం మంచిది.

పసుపు మించి బాగున్న అరటి తోటలలో ప్రతిమొక్కకు 200 గ్రా. యూరియా, 150 గ్రా. పొటాష్ అదనంగా ఇవ్వాలి. విపరీతంగా నష్టం కాని పసుపు పంటకు మెట్ట పంటలకు గూడా అదనంగా 25 శాతం నత్రజని ఎరువులు, పొటాష్ వాడాలి.

ఇసుక మేట వేసిన భూములలో అరటిగెలోకు మాత్రమే ఇసుక ఉంటే లోతుగా దున్ని మెట్టగు పరచవచ్చు. 2, 3 అడుగులంపోతే పొలాలలో పరిచి, పిలిగిడి, జీడి మామిడి, నుబాబుల్ వంటివి వేయడం మంచిది.

వేయదగు పంగడాలు

గోదావరి డెల్టాలోని మూగాటి భూములలో ముందుగా వేసే దాళ్వాకు నవంబరులో నాడుపోసి బి.పి.టి–1235 ఐ.ఇ.టి.–1444 రకాలను డిసెంబరులో నాటాలి. దాళ్వా వరి తర్వాత మార్చి 2, 3 వారాలలో వరి కోతకు 4, 5 రోజులముందు నాసపెట్టిన పెసలు, మినుములు చల్లవచ్చు.

ఎం.ఎల్–267, పూసా–105, సి. డి.ఎం. రకాల పెసలను ఎకరాకు 15 కిలోలు, బి–9, ఎల్.బి.జి–20 రకాల మినుములను ఎకరాకు 18కిలోల చొప్పున చల్లాలి. లేదా నవంబర్‌లో డి. హెచ్. ఎం–13, గంగా–5 రకం మొక్కజొన్నలు వేసి మార్చిలో అవరాలు వేయవచ్చు.

పసుపు నిలవని. పీటి తడి లభ్యం కాగల మెరక భూములలో సాగుకు అక్టోబరులో ఎల్.బి.జి–17 రకం మినుము. మార్చిలో పెసలు లేదా మొక్కజొన్న విత్తవచ్చు. తేలిక భూములలో వేరుశెనగ వేయవచ్చు.

మెట్ట ప్రాంతాలలో సెప్టెంబరు మధ్యలోగా ఎన్.పి–86, మోతి, సి. హెచ్–5, 9 రకాల జొన్నలు. అక్టోబరు వరకు ఎల్.బి.జి–17 రకం మినుములు, సోయాచిక్కుళ్ళు, అక్టోబరులో కంది, ధనియాలు విత్తవచ్చు.

కృష్ణాజిల్లాలో డిసెంబరు 10లోగా దాళ్వా, అరటువాటఅవరాలుగుంటూరు జిల్లాలో వరినాటు ఉంటే వెంటనే నాట్లు, లేదా నవంబరులో బుట్ట మినుము, నేతిమినుములు వేయవచ్చు.

భద్రాచలం ప్రాంతంలో మామూలుగా ఒకేపంట వేస్తారు. పీట అందుబాటులో ఉంటే వరిసాగుకై తెల్లహంస, ఆర్. ఎన్. ఆర్ – 1446, బి.ఇ.టి. – 1444 రకాలు వేయవచ్చు. అవసరమయితే మొలకెత్తిన విత్తనాలు నాటవచ్చు.

సెప్టెంబరు వరకు జొన్న మినుములు విత్తవచ్చు. కొత్తగూడెం డివిజన్‌లో నవంబరులో వేరుశనగ పల్లపేగడి నేలలో అక్టోబరు మధ్య వరకూ కందులు సాగుచేయవచ్చు.

—చలసాని నరేంద్ర

చలపతి-గణపతి — కళాభి



ప్రార్థిస్తున్నాను

ఆర్యా. భీకర, భయంకర వరధకాడికి వచ్చిన గోదావరి. తూర్పు గోదావరి ఖమ్మం జిల్లాలలోని గ్రామాలు సర్వనాశనం అయ్యాయి. ప్రజలుకట్టుబట్టలతో బయట పడ్డారు. దిక్కులేని అనాథలు అయ్యారు. తిండికి మలమల మాడిపోతున్నారు. చివరకు చదువుకోవటానికి పుస్తకాలుకూడా లేక ఎంతోమంది విద్యార్థులు అల్లాడిపోతున్నారు. ఇటువంటి సమయములో వారిని ఆదుకోవాల్సిన బాధ్యత మనందరికీ ఉన్నది. ఇటువంటి సమయములో మనము ఆలస్యము చేస్తే ఎంతో మంది ప్రాణాలినే మువ్వ బాటిల్లుతుంది. అందువలన ప్రతివ్యక్తి ఈ సమస్యను తన కర్తవ్యంగా భావించి, ఉన్నదాంట్లో అంతో ఇంతో సహాయంచేసి వరద బాధితులను ఆదుకోవలసినదిగా ప్రార్థిస్తున్నాను.

కొప్పరపు నాగేశ్వరరావు. ఇంటినెం. 9–6–38. ఎల్.బి.ని. ఆఫీసు ఎదురు అరండల్‌పేట. నరసరావుపేట–522601.

లేఖలు

గోదారీ!

ఓ గోదారీ! మాకు పీడ దారి
మిగిలింది ఏడారి
గోదారీ! మా బ్రతుకులు 'హరీ'
అన్నపూర్ణలో మిగిలింది
అన్నం లేని మున్న
గోదారీ! ఎంతగానో కొలిశాము అనాడు
ఈనాడు ఎంతగానో కోకిందామ
నీ ప్రకోపం చూపించావు
వరద జిల్లాలుగా మార్చావు
గోదారీ! యిచ్చావు మేర భూ
తిమింగలాలకు
మాకు ప్రసాదించావు మంగలాన్ని
ఇదే గోదారీ! నీకు న్యాయం
ఇదే నీకు మా జోహార్లు.

నిమ్మల. వెంకటరెడ్డి, ఉంద్రాజవరం– 534 216

కలర్ టి. వి. సెట్ ఎక్కడ?

ఆర్యా, ముఖ్యమంత్రి "మనకోసం బ్రదానం" అనే పేరుతో ఆంధ్రప్రదేశ్ సమాచార విభాగము వారు ఒక ప్రకటన ద్వారా రాష్ట్ర ప్రభుత్వం వదికోట్లు వేతరించుతున్నట్లు ఆ సొమ్ము ఏ విధముగా ఖర్చు చెయ్యాలో సేదావులు, పంతులేవా వరాయణులు వారి అత్యుదయ ధాతా ప్రయుక్తమైన అభిప్రాయాన్ని ప్రభుత్వంనకు తెలియజేయమని సర్వోత్తమ మానవకు కలర్ టి.వి. సెట్ యివ్వగలమని పేపరులో నెలలో ప్రకటించి యున్నారు.

అయితే ఆ ప్రకటన యింత వరకు కార్య రూపములోకి రాకపోవటం, మాకు నలు యిచ్చిన వేలాదిమంది ప్రజలు కలర్ టి.వి.సెట్ ఒక కలగా మిగిలిపోవటం దురదృష్టకరం. సొమ్ము వేతరించినా వేతరించక పోయిన సర్వోత్తమమానవను ప్రజలకు తెలియజేయుటకు ప్రభుత్వము ఏకు ఏటువంటి యిబ్బంది వుండదుకదా! కావున ప్రభుత్వము వారు వెంటనే ఆ ప్రకటన ఏ దశలో ఉన్నదో మరో ప్రకటనద్వారా తెలియజేయవలసినదిగా కోరుచున్నాము.

బొబ్బిలి బంగారయ్య. బొల్లవారివీధి ఆకివీడు – 524 235

రాజు గార్కి అభినందనలు

ఆర్యా. కపి, బిపి ఎత్తుగల వరద బాధితులకు 10 లక్షల రూపాయలతో కట్టు కొనుటకు బట్టలు, తినుటకు ఆహారము మొదలగునవి సహాయముచేస్తూ ప్రజలను వెలుగులోకి తీసికొస్తున్న మా (మన) 'రెబల్ స్టార్' కృష్ణంరాజుగార్కి నా హృదయ పూర్వక అభినందనలు తెల్పుచున్నాను.

సేన్ని సుధీరబాబరావు "నటరాజు" కృష్ణంరాజు ఫాన్స్. ప్రెసిడెంటు, పడమర వీధి. చల్లపల్లి – 521126.

ఉత్తరకాండ

ఆకుమళ్ల పద్మనాభమూర్తి

1వ సర్గ

అహంత్వంచైవ పౌలస్త్యః యేదాన్యే పూర్వవర్తరాః
నేతాహ్యేషాం మహద్భూతం పతుం దశనయా యథా 40

పౌలస్త్యా! నువ్వు, నేనూ, ఇంతకుముందున్నవాడు– ఇలా అందరినీ కాడులో పశువును బంధించి నడిపించినట్టు నడిపించే నాయకుడు ఆ పుడుపుడే.

వృత్రోదను శుభశ్శంతుః నికుంభ శుంభ ఏవచ
కాలనేమిశ్చ ప్రాహ్లాదిః కూలో వైరోచనో మృదుః 41
యమళార్జునౌచ శంబశ్చ కైటభో మదునా సహ
ఏతే దనవంతి ద్యోతంతి వాంతి వర్ధంతి చైవహ 42

వృత్రుడు, దనువు, శుభుడు, శంభుడు, శుంభ నికుంభులు, కాలనేమి, ప్రహ్లాద నందనుడు. కూటుడు, వైరోచనుడు, మృదువు–యమళార్జునులు, శంబుడు, కైటభుడు, మదువు– వీరంతా తపస్సులు చేశారు– వెలుగు పొందారు– వాయువులాగా సంచరించారు, మేఘాల్లాగా వర్షించారు– ఇలాటి శక్తులన్నీ కలిగించినవారు ఆ పుడుపుడే.

(సశేషం)

[గత సంచిక తరువాయి]

104 అమ్మా-అమ్మమ్మల గారాబులో, శాతయ్య కిటణలో కాంతి రోజురోజుకి పెరగసాగింది.

నిశ్చింతగా తన దృష్టిని చదువుమీద మళ్ళించిన సత్య పరీక్షలు పూర్తయినాయి అన్పించింది.

ముద్దులు మూటకట్టే మాటలతో తొట్టిగావున్న కాంతే ప్రాణం సత్యకు.

ఒకసారి తల్లి ఆల్బమ్ చూపిస్తూ మాళి గురించి కూతురితో మీ నాన్న అని చెప్పటం ఆమె కళ్ళబడి తల్లిని మాటుగా మందలించింది మరెప్పుడు ఆ ప్రసక్తి తేవద్దని.

మర్నాడే అతని ఫొటోలన్నీ తీసేసింది. ఏంచేసిందో ఆమె మనమాత్రే తెలుసు.

★ ★ ★

మాళి పెళ్ళి అయిదుసంవత్సరాలు పూర్తయిందనటాన్కి– గుర్తుగా కాంతికి అయిదో సంవత్సరం వెళ్ళింది.

కూతుర్ని పల్లి కాన్వెంట్‌లో చేర్పించింది.

ఉమెన్స్ కాలేజీలో లెక్చరర్‌గా ఉద్యోగం చేస్తున్న సత్య చాలా మారిపోయింది.

పైకి ఎంతో వింతగాఉన్నా లోలోపల ప్రతిక్షణం కృంగి కృశించిపోతూ ఎన్నో నిద్రపట్టని రాత్రుల్ను ఆలోచనాధారంతో; కన్నీళ్ళతో గడిపిన ఆమె కళ్ళకు కొత్తగా తోడు ఆమరింది.

వాలుజడలోంచి, జారుముడిలోకి నిట్కాచీరల్లోంచి నేతచీరల్లోకి మారిపోయింది ఆమె.

రోజురోజుకి విరాగినిలా మారిపోతున్న కూతుర్ని చూసి "ఏమిటమ్మా సత్యా! వయసుమీరినదానిలా ఆ ముదేమిటి, ఆ చీరలేమిటి? నీ వద్దకి నాకేం వచ్చటం లేదు" అంది బాధగా జయలక్ష్మి.

"కాలేజీలో కంపల్సరీగా ముడివేసుకురావాలమ్మా. రోజూ ఎక్కువల్లో వెళ్ళి రావటం ఆ నిట్కాచీరలకన్నా ఇవే హాయిగా వున్నాయి"

తల్లేం మాట్లాడకపోవటం చూసి మర్నాడే మళోడబను వెంకటగిరి, గద్వాల్, పోలంపల్లి చీరలు తెచ్చుకుంది.

నేతచీరలతో, జారుముడి, కళ్ళజోడుతోవున్న కూతురిరూపం చూస్తున్న ఆ తల్లి మనసు తరుక్కుపోతోంది.

కాలేజీలో స్టూడెంట్సుకి పాఠాలు, ఇంటిదగ్గర కాంత పని,

రోజులు యాంత్రికంగా గడిచిపోతున్నాయి.

కామ్రేడ్ శ్రీనివాస్ తప్పనిసరిగా పార్కతో వస్తున్నాడు.

గతంలో పశ్చాత్తాపపడుతూ చేసిన తప్పుకి క్షమకూడుగా వచ్చి ప్రత్యేకంగా పశ్చాత్తాప క్షమార్పణలు చెప్పుకుని ఇందుకాలను తెంపే తుక్కుమాటి పిందెగా భావించవద్దని వేడుకుంది లలిత.

మాళి అడ్రసు తెలుసుకోవటాన్కి రామకృష్ణ తీవ్రప్రయత్నాలు చేస్తూనే వున్నారు. అతనింకా అక్కడేవున్నాడో ఇండియా తిరిగివచ్చాడో అన్నది శేషప్రశ్నగా మిగిలిపోతుంది.

లలిత ద్వారానే అంతా చెప్పింది అతని మనసులోని మలినాన్ని తొలగించాలన్నదే అతని ఆరాటం.

కాపు మొదటి తప్పించిన మొక్కను తిరిగి తనచేత్తోనే నాటాలన్నది లలిత కాపక్రయం.

"ఏమండీ బొబ్బిని గురించిన సమాచారం ఏమన్నా తెలిసిందా!" అనడిగేది భర్తను.

ఏం? చెప్పవలసిన వివరాలేమన్నా మిగిలిపోయాయా?

[ఇంకావుంది]

దినఫలం

14–9–86 ఆదివారం శక. సం. 1908 – భాద్రపదం – 23

మేషం – భారీ వ్యాపార మయితే, బహు జాగ్రత్తగా వ్యవహరించాలి. ఒడిదుడుకులు లేకుండా దినం గడుపు కోవాలి. బహుశాంతంగా వ్యవహరిస్తే, ఈ దినాన కొంత మేలు జరుగుతుంది.

వృషభం – నూతన యత్నాలు కొన సాగుతాయి. వ్యాపార సంబంధంగా క్రొత్త వస్తువులు సేకరించు కోగలరు. మనశాంతులు, కుటుంబానందం వ్యవహార రీత్యా మేలు చేకూరగల దినం.

మిథునం – పొగొట్టుకొన్న వస్తువులు, డబ్బు, అస్తిపాస్తులు మరలాచేకూర్చుకొనుటకు అనుకూల దినం. యత్నించండి. మలబంగా జరుగవలసిన పని జాప్యం అవుతుంది. ఆరోగ్యాభివృద్ధి.

కర్కాటకం – నూతన వస్తు సేకరణకు అనుకూలం. అవకాశం ఉత్తముల స్నేహం లభ్యం కాగలదు. అలవాటుగా చేసే పనియందు ప్రతికూలం జరుగుతుంది. ముందుగా తెలిసే జాగ్రత్త పడవచ్చుగా!

సింహం – మీ ఆశయాలు నెరవేరుతాయి. ఇంట శుభం జరిగే అవకాశముంది. ఒకానొక వ్యవహారంలో వ్యర్థ ప్రయాసయే, అని గ్రహింపగలుగుతారు. వస్తువాహన సేకరణకు అనుకూలం. స్థితియందు వృద్ధి.

కన్య – నూతన యత్నాలు కొనసాగుతాయి. అభిమానుల ఆదరణకు అవకాశం, వృత్తి యందు మేలు, నూతనోద్యోగాలు కొందరికి లభించవచ్చు. అప్రయత్నంగా ఒకానొక వ్యవహారం సానుకూలం.

తుల – ఆయి రోజులో కొంతవృద్ధి, ఏది మంచిదో, ఏది కాదో, ఎవరు మిత్రులో, ఎవరుకారో తెలిసికొని మసలితే మీకు మేలే. ఎంతో కాలంగా ఆశించిన వాహనం సంపాదించుకో గలుగుతారు.

వృశ్చికం – ఉద్యోగ రీత్యా మనస్పర్థలు రావచ్చు. ఒకానొక చిక్కులో చిక్కినట్లు ఈ దినమే తెలిసి కొంటారు. విశ్రాంతి ప్రధానం. ఓర్పుతో చిక్కునుంతి విముక్తి పొంద గలుగుతారు.

ధనుస్సు – నూతన వస్తు సేకరణకు అవకాశం. 'కోర్టు' వ్యవహారం సానుకూల మవుతుంది. అభిమానుల ఆదరణ లభిస్తుంది. విద్యా విషయంగా పెంపు చేకూరుతుంది.

మకరం – ఆదాయమున్నది. వ్యాపారాన పదవకాశాలు లభ్యమవుతాయి. ధనవంతుల ఆదరణ లభిస్తుంది. ఉపకృతి పొందగల అవకాశా లున్నాయి. సాధింతు కోండి.

కుంభం – నూతన వ్యాపారం కొందరు ప్రారంభించ వచ్చు 'కాయింటు' వ్యాపారం కొనసాగుతుంది. కొందర ఇంట జరుగవలసిన శుభ కార్యాలు వాయిదా పడుతాయి. నాణ్యత విధాలా వృద్ధి.

మీనం – ఇటీవల కొన్ని విధాల బాధపడినారు. కొంత నష్టం అనుభవించారు. ఈ దినాన మీకు ఆశాకిరణం కనిపిస్తుంది. ధనలక్ష్మి. ధనాధ్యుల ఆదరణ, గౌరవం.

– విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

ఆదోనిలో పి.జి. కేంద్రం ఏర్పాటుకు వినతి

ఆదోని, సెప్టెంబర్ 13 :

ఆదోనిలో పి.జి. సెంటర్ ఏర్పాటు చేయాలని భారత విద్యార్థి సమాఖ్య పట్టణ మహాసభ ఆమోదించిన తీర్మానంలో ప్రభుత్వాన్ని కోరారు. మహిళలకు ప్రత్యేక వసతి గృహం. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు హాస్టలు, సెహూరి మెమోరియల్ మున్సిపల్ హైస్కూలు పైకప్పు మరమ్మతు అంశాలను కూడా తీర్మానంలో ప్రస్తావించారు.

సమాఖ్య కార్యక్రమాలను పట్టణ కార్యదర్శి శ్రీ బి. ఎంకన్న తెలిపారు. జాతిని విచ్ఛిన్నం చేసే ఉద్యమాలకు విద్యార్థులు పావులుగా ఉపయోగపడకూడదని జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీ పి. ఎస్. జాగేంద్ర హితబోధ చేశారు. విద్యార్థులు తమ సమస్యలతోపాటు ప్రజా సమస్యల పరిష్కారానికి కూడా పాటుపడాలని శ్రీ బి. రామాంజనేయులు, శ్రీ వి. హంపయ్య కోరారు. శ్రీ పి. రాధాకృష్ణ అధ్యక్షత వహించారు.

నూతన కమిటీకి అధ్యక్షుడుగా శ్రీ కె. మల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా శ్రీ బి. యంకన్న ఎన్నికయ్యారు.

మార్కుల జాబితాలు రాలేదు

ఆదోని ఆర్ట్స్-సైన్స్ కాలేజీ విద్యార్థులు కొందరు మార్కుల జాబితా రావందుకు ఆందోళన చెందుతున్నారు. గత జూన్‌లో జరిగిన బియ్యే మొదటి సంవత్సరం మార్కుల జాబితాలు బి. యంకన్న, చంద్రగుడుకు యింత వరకు అందలేదు. కె. నాగరాజ్, యు. నాగరాజులకు బియ్యస్సీ మొదటి సంవత్సరం మార్కుల జాబితాలు అందలేదు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా హాల్ టికెట్లు కాని విద్యార్థులు ప్రిన్సిపాలు ప్రత్యేకానుమతితో పరీక్షలకు హాజరయ్యారు. అయితే వీరి నడబద్దల వరిజె పరిశాలలో బిలిపివేసినట్టు తెలిసింది.

యూనివర్సిటీ నుంచి ఎలాంటి సమాధానం కాని, మార్కుల జాబితా కానీ రాలేదు. మళ్లీ పరీక్షలకు ఫీజు కట్టే గడువు కూడా తీరిపోవడంతో విద్యార్థులు కలవరపడుతున్నారు. మార్కుల జాబితా వెంటనే పంపాలని ఎస్. ఎఫ్. ఐ. పట్టణ కార్యదర్శి శ్రీ బి. యంకన్న అధికారులను విజ్ఞప్తి చేశారు. (కం)

కొత్త కమీషన్‌ను నియమిస్తే బహిష్కరిస్తాం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 13 :

నవసంఘర్షణ సమితితోనూ, సమసంగ్రామ పరిషత్‌తోనూ ముఖ్యమంత్రి కుదుర్చుకున్న ఒప్పందం వెనుకబడిన తరగతులకు ఎంత మాత్రం న్యాయం చేసేదిగా లేదని ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ మండలి అభిప్రాయపడింది.

మండలి అధ్యక్షుడు శ్రీ- వేరం కుదర్శనరావు ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎం. వి. వెంకటాచారి ఒక సంయుక్త ప్రకటన చేస్తూ ఈ ఒప్పందాలు ఉద్యమాన్ని తప్పుదోవ పట్టడానికి తూలొందించబడ్డాయని అన్నారు.

కొత్త కమీషన్ ఏర్పాటు చేయటం అంటే ధనాన్ని సమయాన్ని అనవసరంగా వ్యర్థం చేయటమేనని, ఒక వేళ ప్రభుత్వం కమీషన్‌ను ఏర్పాటు చేస్తే అన్ని తరగతుల సంఘాలూ ఆ కమీషన్‌ను కలిసి కట్టుగా బహిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

కేంద్ర ప్రభుత్వం రెండు కమీషన్లను ఏర్పాటు చేసినా వెనుకబడిన తరగతుల వారికి ఇంతవరకూ ఒరిగింది లేదనీ, ప్రభుత్వ పాలనా మంచి మాత్రం జరుగుతుందనీ, ఇక ఈ కమీషన్‌లను కలవటానికి దూర ప్రయాణాలు చేసి వెళ్లిన వెనుకబడిన తరగతుల వారు తమను కూడా బాగానే అవమానించారనీ, ఇంత జరిగినా వసతిగృహాలు శూన్యమనీ వారు అన్నారు.

మురళీధరరావు కమీషన్ క్రింద పోస్టులు అడ్డు అయినా వొగిందని ఏమిశేకరనీ, రేపు నియమించే కొత్త కమీషన్ నివేదిక సమర్పించబడిన తరువాత కూడ యిదే పరిస్థితి తలెత్తదని నమ్మకం ఏమిటనీ వారు అన్నారు.

ఆ నివేదికపై మళ్లీ ఆందోళన తలెత్తితే ముఖ్య మంత్రి చర్చలకూ జరిపి దానిని రద్దు చేసి మళ్లీ కొత్త కమీషన్‌ను నియమిస్తారా అని వారు ప్రశ్నించారు.

ఈ నివేదికలన్నిటినీ తర్చించటానికి 28న మండలి కార్యనిర్వాహక సమావేశాన్ని ఏర్పాటుచేస్తున్నామనీ, దానికి వెనుకబడిన తరగతుల ఛాయకులందరినీ ప్రత్యేకాహ్వానితులుగా విలువగలమని వారు అన్నారు.

మురళీధరరావు కమీషన్ నివేదికను తు. చ. తప్పకుండా అమలుజరుపాలనీ, అదాయకరిమితిని ఎత్తివేయాలనీ వారు కోరారు.

సుప్రీం కోర్టుకు అప్పీలు చేయాలి

పెండిన రిజర్వేషన్ల ఉత్తర్వును కొట్టివేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రజా వ్యతిరేకమైనదనీ, సమసంగ్రామ పరిషత్ నాయకులతో ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందం నేపథ్యాధితమయిన కుట్ర అని ఆంధ్రప్రదేశ్ రిజర్వేషన్ల పరిరక్షణ సంస్థ కన్వీనర్ డా. వీరకంఠేశ్వరరావు వ్యాఖ్యానించారు.

నేటి పాయంకాలం డా. వీరకంఠేశ్వరరావు అధ్యక్షతన ప్రతినిధుల సమావేశంలో హైకోర్టు తీర్పును విమర్శిస్తూ దానికి వ్యతిరేకంగా సుప్రీం కోర్టుకు అప్పీలు అయిన అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ దివాలాకోరుతనం

హైదరాబాద్, సెప్టెంబరు 13:

రిజర్వేషన్ల అంశంపై జాతీయ వరమైన అవగాహన విధానం రూపొందించే బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని ముఖ్యమంత్రి శ్రీ రామారావు అనడం రాష్ట్ర ప్రభుత్వ దివాలా కోరుతనాన్ని తెలియజేస్తున్నదని రాష్ట్ర బి.సి. సంఘం అధ్యక్షుడు పార్లమెంటు సభ్యుడు శ్రీ టి. బాలాగౌడు విమర్శించారు.

వెనుకబడిన తరగతులపాలిట అపకారపూరుపుడిగా ఊరూరు తిరిగి ప్రచారం చేసుకున్న శ్రీ రామారావుకే ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టుకు అప్పీలుకు వెళ్లాలని ఆయన డిమాండ్ చేశారు.

అంతేగాని రాష్ట్ర ప్రభుత్వం చెయ్యగలిగింది చెయ్యక స్వార్థంతో కేంద్ర ప్రభుత్వంపై బాధ్యత నెట్టడానికి తిప్పలుపడడం అర్థరహితం ఉన్న ఒత్తిడులను లొంగి తన రాజకీయ ప్రయోజనాలకు బి.సి. అభ్యర్థుల కొద్దుగల ఉన్న రిజర్వేషన్లను పీడ రక్షించవ తనమని పేర్కొన్నారు.

కార్యదాలికి ప్రయత్నించడం శ్రీ రామారావుకు మంచి పనికాదని ఆయన హెచ్చరించారు.

కృష్ణయ్య ఖండన

ముఖ్యమంత్రితో కుమ్మక్కయినట్లు రాష్ట్ర బి.సి. సంఘం కార్యదర్శి తనపై చేసిన అరోపణను సమసంగ్రామపరిషత్ అధ్యక్షుడు శ్రీ ఆర్. కృష్ణయ్య ఖండించారు.

ఏమాడు బి.సి.ల గురించి పోరాడకుండా స్వార్థ రాజకీయాల కోసం బి.సి.లను ఉపయోగించుకుని పత్రికా ప్రకటనల ద్వారా రాజకీయ నాయకులు కావాలని కోడకోవడాన్ని బి.సి. ప్రజలు క్షమించరని ఆయన తెలిపారు.

తనను విమర్శించిన బి.సి. సంఘం కార్యదర్శి ఏనాడైన బి.సి.ల గురించి పోరాడాడా అని ఆయన ప్రశ్నించారు. అయప్రకాశ్ నారాయణ్, రామమనోహర్ లోహియాలను సామూహికంగా ప్రార్థిస్తామనీ, 19వ హైకోర్టు తీర్పుకు విరసనగా గాంధీ జ్ఞానమందిర్ నుంచి పనిచాలయం దాకా మౌనప్రదర్శన నిర్వహిస్తామని డా. రావు వివరించారు.

మరో ఇరవై రోజుల్లో తమ సంస్థ రాష్ట్ర స్థాయి సదస్సునీ, భారం రోజుల్లో నగర స్థాయి సదస్సును నిర్వహించి అందరి అభిప్రాయాలను సేకరిస్తుందని ఆయన అన్నారు.

విజాగ్‌బాబు విలేఖరులచే సంచార న్యాయస్థానం ప్రారంభ సభ బహిష్కరణ

విజాగ్‌పాటం, సెప్టెంబరు 13 :

రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి వర్యుడన పందర్శనం స్థానిక బార్ అసోసియేషన్ విలేఖరుల వల్ల ప్రదర్శించిన నిర్లక్ష్య ధోరణికి నిరసనగా విజాగ్‌పాటం జర్నలిస్టులు సంచార న్యాయస్థానం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని బహిష్కరించారు.

ప్రధాన న్యాయమూర్తి శ్రీ కె. జాస్కరన్ నేడు విజాగ్‌పాటంలో సంచార న్యాయ స్థానానికి జరిపే ప్రారంభోత్సవ కార్యక్రమానికి విలేఖరులకు ఆహ్వానాలు అందలేదు. అయినా ప్రారంభ కార్యక్రమానికి వెళ్లిన విలేఖరులకు కనీసం తార్చోవడానికి కుర్చీలైనా వేయలేదు. బార్ అసోసియేషన్ అధ్యక్షునికి ఈ విషయం తెలిసినా తమకు కార్యక్రమానికి ఎలుబంటే సంబంధం లేదని తెల్పారు. దీనితో నిరసనగా విలేఖరులు కార్యక్రమాన్ని బహిష్కరించారు. (వి)

సారథి విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 13 :

రిజర్వేషన్లకు వ్యతిరేకంగా విద్యార్థులు ప్రారంభించిన ఉద్యమాన్ని వాడుకోడానికి కొన్ని రాజకీయ శక్తులు ప్రయత్నిస్తున్నాయని నవసంఘర్షణ సమితి తర్జుమాలు పంపిణీ అధ్యక్షుడు శ్రీ పి.ఎస్. సారథి నేడు తెలిపారు. ముఖ్యమంత్రితో కుదుర్చుకున్న ఒప్పందం విద్యార్థుల ప్రయోజనాలను కాపాడుతుందని, ఉద్యమాన్ని విరమించాడు తక్షణం తరగతులకు హాజరుకావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఉద్యమాన్ని విరమించుకున్నాం

కుదిరిన ఒప్పందాన్ని ప్రభుత్వం అమలు పరుస్తుందనే నమ్మకం ఏమకు కుదిరినందువల్ల ఉద్యమాన్ని వాయిదా వేసి తరగతులకు విడుదకు హాజరవుతామని రాష్ట్రంలోని మెడికల్ కాలేజీ సంయుక్త కార్యాచరణ సమితి కో ఆర్డినేటర్ డా॥ రమణారెడ్డి తెలిపారు.

మాస్కోకు ఎయిర్ బస్ సర్వీసు

లండన్, సెప్టెంబరు 13 :

ఎయిర్ ఇండియా వారానికి రెండు సార్లు మాస్కోకు నడిపే సర్వీసు ఇక మంచి బోయింగ్ 707 విమానాలతోగాక ఎయిర్ బస్‌తో నడుపుతారు. ఢిల్లీమీదుగా ప్రతి మంగళ, శనివారాలు ఈ సర్వీసు నడుస్తున్నది.

బ్రిటిష్ ప్రధాని విమానానికి బాంబు బెదిరింపు

లండన్, సెప్టెంబర్ 13 :

నార్వే నుంచి శుక్రవారం రాత్రి బ్రిటిష్ ప్రధాని శ్రీమతి థాచర్ లండన్ తిరిగి వచ్చినపుడు విమానాశ్రయంలో అగ్నిమాపక శకటాలు, అంబులెన్సులు సిద్ధంగా వుండాయి.

ఓస్లోనుంచి బ్రిటిష్ ప్రధాని విమానం బయలుదేరిన పది నిముషాలకు ఆ విమానంలో బాంబు ఉన్నదని ఎవరో ఒక పత్రికా కార్యాలయానికి ఫోన్ చేసారు. ఈ సమాచారం వెంటనే పైలట్‌కు అందజేశాడుగాని ప్రయాణం కొనసాగించాలనే అధికారులు నిర్ణయించారు. విమానం సురక్షితంగా లండన్ చేరుకున్నది. బాంబు బెదిరింపు ఉత్తుత్తిదని తేలింది.

నేపాల్ మెదడు వ్యాధికి 60 మంది బలి

కాట్మండు, సెప్టెంబర్ 13 :

నేపాల్‌లో మెదడుకు సంబంధించిన వ్యాధిమూలంగా గత రెండు నెలలలో 60 మందికిపైగా మరణించారు. ఒక్క బిరాట్‌నగర్‌లోనే 46 గురు ప్రాణాలు కోల్పోయారు. నేపాల్‌గంజ్‌లో 18 మంది చనిపోయారు.

సరికొత్త రీతిలో పరిషత్ సంగ్రామం

నల్లగొండ, సెప్టెంబరు 13 :

నల్లగొండ జిల్లా సమసంగ్రామ పరిషత్, పెండిన రిజర్వేషన్లను యథాతథంగా అమలుపరచాలని కోరుతూ నిర్వహిస్తున్న నిరసన దినాల కార్యక్రమంలో 14 న హరిజన, గిరిజనులు, 16న హరిగాయులు, మాంస దుకాణదారులు, 16 న రజకార్మికులు, 17 న విశ్వ బ్రహ్మణులు తమ వృత్తి పనులను మానేస్తారు.

గురువారం నాడు దర్జీలు నిరసన సాటించి పాపులు మానేశారు. శనివారం నాడు యాదవులు పాల సరఫరా బంద్ చేయడంతో ఉదయం నాటికి టీలకు నోచుకోని ప్రజలు ఇబ్బంది పడ్డారు. (వి)

విద్యార్థులకు ఎన్టీఆర్ ద్రోహం: రవిప్రకాశ్ ఆరోపణ

హైదరాబాద్, సెప్టెంబర్ 13 :

రిజర్వేషన్ల పెంపుదల కేసులో రాష్ట్ర హైకోర్టు తీర్పును గౌరవిస్తామని, అప్పీలు చేయమని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రామారావు వాగ్దానం చేసి యిప్పుడు తన వాదాన్ని మార్చుకుని విద్యార్థివర్గానికి ద్రోహం చేశారని నవసంఘర్షణ సమితి నగర శాఖ తరపున శ్రీ ఎం. రవి ప్రకాశ్ రెడ్డి ఆరోపించారు.

కాలా పరిణామాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా వుండాలని ఆయన హెచ్చరించారు. తరగతులకు బహిష్కరించాలని ఆయన విద్యార్థులకు సూచించారు. నగర కళాశాలలు, కాంపిలోని సమితి శాఖలు ప్రజలకు ముఖ్యంగా విద్యార్థులకు ముఖ్యమంత్రి స్పష్టంచిన సంకేతాన్ని వివరించి, సంఘటితం కావాలని ఆయన పిలుపు ఇచ్చారు.

అడ్వకేట్ జనరల్‌గా శ్రీ ఐ. మనోహర్ పదవీ స్వీకారం

హైదరాబాద్, సెప్టెంబర్ 13 :

ప్రస్తుతం అదనపు అడ్వకేట్ జనరల్‌గా ఉన్న శ్రీ ఇల్లింటి మనోహర్‌ను రాష్ట్ర నూతన అడ్వకేట్ జనరల్‌గా గవర్నర్ నియమించారు. ఆయన ఈ నెల 10న పదవీ స్వీకారం చేశారు. శ్రీ మనోహర్ చిత్తూరు జిల్లా సత్యవేడు తాలూకాలోని చదరంబక్కం గ్రామంలో 1938 జూలైలో జన్మించారు.

టి. టి. డి. విరాళం రూ. 50 లక్షలు

హైదరాబాద్, సెప్టెంబర్ 13 :

దేవాదాయ శాఖ మంత్రి శ్రీ యతి రాజారావు, రెవిన్యూ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి శ్రీ పి. కె. దొరస్వామిని వెంట తీసుకొని ముఖ్య మంత్రిని కలిసి తిరుపతి, తిరుమల దేవస్థానం నిధుల నుండి మొదటి వాయిదా రూ. 50 లక్షల చెక్‌ను, టి. టి. డి. ఉద్యోగుల నుండి ముఖ్య మంత్రి సహాయ నిధికి గాను రూ. 12,222 విలువగల మరో చెక్కును బహూకరించారు.

ముఖ్యమంత్రి సహాయ నిధికి ఇంత వరకు చెల్లించిన మొత్తాలలో ఇదే అత్యధిక మొత్తం.

వినాయక విగ్రహాల నిమజ్జనకు ఏర్పాట్లు

హైదరాబాద్, సెప్టెంబరు 13:

ఈనెల 17వ తేదీన జరిగే వినాయక విగ్రహాల నిమజ్జనోత్సవం ఏర్పాట్లను పరిశీలించడానికి, 15వ తేదీ సాయంత్రం 4 గంటలకు సిద్ధియంబర్ బజారులోని బహేతిభవన్‌లో జంటనగరాల పోలీస్ మండల నిర్వహకులందరూ హాజరుకావాలని భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి అధ్యక్షుడు జి.పుల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి భరత్‌సింగ్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంలో నగర పోలీసు కమిషనరు శ్రీ టి. ఎస్. రావు పాల్గొంటారని తెలిపారు.

తరగతులను బహిష్కరిస్తున్న రెడ్డి మహిళా కళాశాల విద్యార్థినులు.

కాలేజీలలో కంప్యూటర్ కోర్సులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 13:

కళాశాలల్లో, విశ్వ విద్యాలయాలలో అదునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన కంప్యూటర్ కోర్సులను ప్రవేశ పెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తున్నదని,

ప్రభుత్వ జూనియర్ కాలేజీల డాక్టరేట్ లెక్చరర్ల సంఘం ఏర్పాటు చేసిన సదస్సును విద్యా శాఖ మంత్రి శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు ఇవాళ ప్రారంభిస్తూ పై విషయాన్ని తెలిపారు. జూనియర్ కళాశాలల పాఠ్యాంశాలలో పొందుపరచబడిన కంప్యూటర్ సాంకేతిక పరిజ్ఞానం గూర్చి మన రాష్ట్రంలోని కొందరు జూనియర్ లెక్చరర్లకు విరుదు శిక్షణ ఇవ్వటం జరిగిందని శ్రీ నాయుడు ఈ సందర్భంగా పేర్కొనారు. ఉన్నత విద్యా శాఖలో వృత్తి విద్యాకోర్సుల విభాగాన్ని ప్రారంభించటానికీ, ఇందుకు సంబంధించి లెక్చరర్లకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించటానికి ఈ ఏడాది రు. 13 లక్షల బడ్జెట్ కేటాయించామని మంత్రి వెల్లడించారు.

ఉన్నత విద్యా కమీషనరేట్ త్వరలోనే పని చేయడం ప్రారంభిస్తుందనీ, కొత్త కాలేజీల స్థాపనకు అనుమతి మంజూరు చేయటం క్రొత్త పోస్టులను సృష్టి చేయటం గ్రాంట్లను మంజూరు చేయటం లాటి సమస్యలను కమీషనరేట్ నిర్వహిస్తుందని శ్రీ నాయుడు తెలిపారు.

1987-88 విద్యా సంవత్సరం నుంచి ఎంపిక చేసిన కొన్ని ప్రాంతాలలో ఓపెన్ అడ్మిషన్ కాలేజీలను ప్రారంభిస్తామనీ, దృశ్య-శ్రవణ సాధనాల ద్వారా అందులో విద్యాబోధన చేస్తారని మంత్రి పేర్కొంటూ జూనియర్ కళాశాలల్లో అడ్మిషన్ల రద్దీని తగ్గించడానికే ఓపెన్ అడ్మిషన్ కాలేజీలను నెలకొల్పుతున్నామని వివరించారు.

ఇంటర్మీడియెట్ విద్యార్థుల కోసం వీడియోలలో పాఠాలను రూపొందించే పనిని ఇంటర్మీడియెట్ బోర్డు ఇదివరకే ప్రారంభించిందనీ తర్వాతంతిర నిపుణులు, అనుభవజ్ఞులయిన ఉపాధ్యాయులు ఈ పాఠాలను రచయిత్రులు చేయటంలో నిమగ్నులై వున్నారని ఆయన చెప్పారు.

టెలివిజన్‌సెట్లు, టేప్‌రికార్డర్లు, టేపు చేయబడిన పాఠాల కేసెట్లు, వీడియో కేసెట్-రికార్డర్లతో ఓపెన్ అడ్మిషన్ కాలేజీల లైబ్రరీలను అభివృద్ధి పరుస్తామని మంత్రి వెల్లడించారు.

డాక్టరేట్ లెక్చరర్ల సమస్యలను ఉన్నంగా పరిశీలించి తగిన చేయూత నిస్తానని మంత్రి వారికి హామీ ఇచ్చారు.

రాష్ట్రంలోని అన్ని డిగ్రీ కళాశాలల్లో సైన్సు సెక్షన్లను ప్రారంభించడమనీ, రాష్ట్రంలో శాస్త్రీయవిద్యను అభివృద్ధి పరిచే విషయమై సంప్రదింపులు ఇవ్వటానికి ఒక కమిటీని ఏర్పాటు చేయనుపనీ, యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ ప్రాంతీయ విభాగమైన సౌత్-జోన్ విభాగమైనా నెలకొల్పే ప్రయత్నాలు చేయనుపనీ ప్రత్యేకంగా కేవలం వృత్తి విద్యనే బోధించే జూనియర్ కళాశాలను నెలకొల్పుమని సంఘం కార్యదర్శి శ్రీ రామ్‌మోహన్ విజ్ఞప్తి చేశారు.

ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి శ్రీ మాధవరెడ్డి సదస్సుకు అధ్యక్షత వహించారు.

గుంటూరు సభపై సాయి పునరాలోచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 13 :

ముఖ్యమంత్రితో కుదిరిన ఒప్పందాన్ని తాము గౌరవిస్తున్నామని వారు స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి సమక్షంలో ఆ ఒప్పందాన్ని కుదుర్చుకున్న నాయకులు ఇప్పుడు ఆ ఒప్పందం పట్ల అనుమానాలు రేకెత్తించడం దురదృష్టకరమని పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి సమక్షంలో చర్చలలో 16 మంది కార్యవర్గ సభ్యులు పాల్గొని మెమోరాండంకు అనేక మార్పులు చేర్పులు సూచించి రెండు గంటల చర్చల తర్వాత సంతృప్తికరంగా వెళ్ళారని చెప్పారు. రాష్ట్రకార్యవర్గం కూడా ఒప్పందాన్ని పూర్తి సంతృప్తిగా ఆమోదించిందని అయితే అతర్వాతే కొన్ని స్వార్థ శక్తులు, రాజకీయగ్రూపులు ఉద్యమంలో ప్రవేశించి విద్యార్థులను తమస్వార్థ ప్రయోజనాలకు అనుగుణంగా ఉపయోగించుకోడానికి ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు.

ఇటువంటి శక్తుల బారి నుండి సంఘటన సమితి మంచి రక్షించుకోవాలని, సమితి ప్రారంభించిన ఉద్యమం ఏరాజకీయపార్టీకిగాని, వ్యక్తికిగాని వ్యతిరేకంగా ఉద్దేశించింది కాదని తెలిపారు. ముఖ్యమంత్రితో కుదుర్చుకున్న ఒప్పందంలన్ని విధాల విద్యార్థుల ప్రయోజనాలను కాపాడుతుందని మాజీ అడ్వకేట్ జనరల్ శ్రీ పి. రామచంద్రారెడ్డి, ప్రముఖ న్యాయవాదులు శ్రీ శ్రీనివాసమూర్తి, శ్రీ ఎల్లారెడ్డి స్పష్టం చేశారని వివరించారు.

ఈ ఒప్పందాన్ని గౌరవిస్తూ దానిని ఎట్లా అమలుచేస్తారనే విషయం ప్రభుత్వానికి వదిలిపెడుతున్నామని చెప్పారు. ఒకవేళ ఒప్పందాన్ని ప్రభుత్వం ఉల్లంఘిస్తే తిరిగి ఉద్యమం ప్రారంభిస్తామని తెలిపారు.

విద్యార్థులకు రాజకీయ కాలుష్యం వద్దు

కలకత్తా, సెప్టెంబరు 13:

విద్యార్థులు, ఉపాధ్యాయుల వ్యవహారాలలో జోక్యం చేసుకోవటాన్ని విరమించాలని రాజకీయ వాదులకు రాష్ట్రపతి శ్రీ జైల్‌సింగ్ పిలుపు యిచ్చారు.

పాఠశాలలు, కళాశాలలను రాజకీయ కాలుష్యం నుండి దూరంగా వుంచకపోతే భవిష్యత్తులోని సవాళ్ళను ఎదుర్కొనే విధంగా రానున్న తరాలను తీర్చిదిద్దకాలమని ఆయన హెచ్చరించారు. "మన పిల్లలు ఆరోగ్యకరమైన ఎదుగుదలలో అనవసరమైన అడ్డు వ్యక్తులను దూరం చేయాలి" అని ఆయన అన్నారు.

స్థానికులా మార్టినిరీ సంస్థ వ్యవస్థాపకుడు మేజర్ జనరల్ క్లాడ్ మార్టిన్ 151వ సంస్మరణ దినోత్సవాన్ని ఆయన ప్రారంభించారు. దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో విద్యార్థులకు కూడా బాధ్యత వుంటుంది. వారు యితర దేశాల వారితో పోటీపడదలిస్తే ఉత్పాదన రహితమైన ఆందోళనలవల్ల పరిణతులేదని, వాటివల్ల జ్ఞానం, సంపద పెరగవని రాష్ట్రపతి హెచ్చరించారు. "ఇయమరహిత్యం అపవిత్రత" అని ఆయన అన్నారు.

విద్యార్థులలో అశాంతి, అసంతృప్తి ప్రస్తుత సమాజంలోని పెద్ద విషాదం అని ఆయన అన్నారు. యువతరంపట్ల తనకు ప్రగాఢ విశ్వాసం వుందనీ, వారు ప్రపంచంలో ఎవరికీ తీసిపోరని ఆయన అన్నారు.

అయితే వారి ప్రగతికి అనువయిన ఆరోగ్యకర వాతావరణం కల్పించి, వారిని సమగ్ర మానవులుగా తీర్చిదిద్దాలని ఆయన చెప్పారు. తరతరాలుగా నిర్లక్ష్యానికి గురయిన వర్గాల పట్ల విద్యారంగంలో శ్రద్ధచూపాలని ఆయన అన్నారు.

మారిన విద్యావిధానం అసాస్యత అభివృద్ధికే ఉద్దేశించినదని ఆయన చెప్పారు.

సమదేశంలో విద్య కేవలం లౌకిక దృక్పథంతోనేకాక విలువయిన దేశ సాంప్రదాయాలు, సత్యము, విశ్వశాంతి లక్ష్యాలతో వుండాలని ఆయన వాంచించారు. దేశ గౌరవాన్ని విద్య ఇనుమడింపచేయాలని ఆయన అన్నారు.

క్లాడ్ మార్టిన్, రామమోహనరాయ్, మదనమోహన మాలవ్య, స్వామి వివేకానంద, రవీంద్రనాథ ఠాగూర్, సర్ సయ్యద్ అహ్మద్‌ఖాన్‌లు విద్యారంగానికి చేసిన సేవలను ప్రస్తుతిస్తూ వారి పరంపరను మనం కొనసాగించాలని శ్రీ జైల్ సింగ్ ఉద్బోధించారు.

దేశ ప్రజలు సమైక్యంగా వున్నందున ప్రపంచంలో ఎవ్వరికీ యీ దేశాన్ని విచ్ఛిన్నం చేయలేదని ఆయన అన్నారు. యువ్వనపు ఆవేశంతో విద్యార్థులు కొన్ని పొరపాట్లు చేసినా పెద్దలు పట్టించుకోరాదని అంటూ "జాయి విద్యార్థులుగా వున్నప్పుడు చేసిన పొరపాట్లను పెద్దలు మదువరాదు" అనేధావంతుల కవితను ఆయన వినిపించారు.

హైజాకర్లు అఫ్ఘన్లా? పాకిస్తానీలా?

(1 వ పేజీ తరువాయి)

మంత్రి శ్రీ భట్టోకు మద్దతునిచ్చే సంస్థలకు చెందిన వారే యీ హైజాకర్లని శ్రీ జియా చెప్పిన తీరు గమనించదగినది. భగవంతుని సేవకుల సంస్థ' ఎల్-జుల్ ఏకర్‌కు చెందినది. దాని పేరు వార్తలలో వచ్చింది.

సింధీ గవర్నరు శ్రీ జెహందద్‌ఖాన్ పాకిస్తాన్ ప్రభుత్వం తరపున సంప్రదింపులు జరిపారు. ఆయన కూడా లండన్ పత్రికాగోష్ఠిలో ఎలాటి వివరాలు యివ్వలేదు.

మృతులలో చాలా మంది భారతీయులు లేదా ప్రవాస భారతీయులు అయివుండడం గురించిన సందేహాలకు సరయిన సమాధానాలు రాలేదు. అమెరికన్, బ్రిటిష్, కెనడియన్ ప్రయాణీకులు ఎంతో మంది వున్నారు.

ఏమయినా హైజాకర్లు ఎవరయినదీ అచ్చిరంగా తెలిస్తేనే పూర్తి సమాచారం అందుతుంది. వారు అఫ్ఘన్ శరణార్థులా, పాకిస్తాన్ కిరాయి ముఠాల వారా అనేది తేలవలసి వున్నది. ఇదుపరిలోను భారత వ్యతిరేకత బలంగా నాటుకుని వున్నది.

హైజాకర్ల సంఖ్య నాలుగు. వారికి విమానంలో ఎవరో అండగా వుండి వుంటారని ప్రయాణీకుల అనుమానం. భద్రతా సిబ్బంది మద్దతుతోనే వారు విమానంలో ప్రవేశించి వుంటారు. విమానంలో ప్రేలుడు సామగ్రి వున్నదంటే లోపల వున్న వారి మద్దతు లేకుండా ఎలా వుంటుంది?

రాజేష్ కుమార్‌ను మొదట కాల్చి చంపారు. ఇందుకు కారణం వున్నాది. అతను విమానంలో ఏదో సామగ్రి పుట్టి పనిగట్టారు. పైగా హైజాకర్లను గుసగుసలు విన్నారు. హైజాకర్లను పాకిస్తాన్ భద్రతా సిబ్బంది గుర్తించారు. ఆ నలుగురిలో ఒకడు మాత్రమే గాయపడ్డాడు.

ఎయిర్ మార్షల్ షబీర్ హుస్సేన్ జడుపునున్న వివరణ తీరు గురించి కొన్ని ప్రశ్నలు పుదయిన్నాయి. తూటాలకు దెబ్బతిన్న ఆ విమానం బాగయింది. తిరిగి కరాచీ నుంచి వెళ్లిపోయింది.

పాక్ ప్రభుత్వంపై బేనజీర్ తీవ్ర విమర్శ

లండన్, సెప్టెంబర్ 13:

పాకిస్తాన్‌లో ప్రజాస్వామ్యాన్ని పాతిరంగా అణచివేయడానికి ప్రభుత్వం సిద్ధంగా వున్నదని పీపుల్స్‌పార్టీ నాయకురాలు బేనజీర్ భుట్టో 'టైమ్స్' పత్రికకు ఇచ్చిన ఇంటర్‌వ్యూలో చెప్పారు.

"పాకిస్తాన్ సైనిక ప్రభుత్వం తాము రూపొందించిన నిబంధనలను తనే ఉల్లంఘిస్తున్నది. ప్రతిరోజూ ఈ నిబంధనలను మారుస్తుంది. స్వేచ్ఛగా పూపిరిపీల్చుకోవడానికి కూడ అనుమతించదు" అని ఆమె అన్నారు.

లెక్క ప్రకారంలో 1990 సంలో ఎన్నికలు జరగవలసి వున్నది. రాజకీయ ఒత్తిడి ద్వారా ఈ లోగా ఎన్నికలు జరిపేందుకు ప్రభుత్వాన్ని లొంగదీయగలిగితే ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు జరిగేట్టు చూడవచ్చునని ఆమె అభిప్రాయపడ్డారు.

ప్రజాస్వామ్య పునరుద్ధరణకు పీపుల్స్ పార్టీకోసం పనిచేస్తున్న ఇతర ప్రతిపక్షపార్టీలపట్ల ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆగస్టు 14 ఆందోళన పైవ్యాన్నికి తమ పార్టీ బాధ్యతలేదని ఆమె అన్నారు. ఒక్క పీపుల్స్ పార్టీయే ఆ ఆందోళనకు పూనుకొనివుంటే అది మరొకరీతిలో వుండేదని ఆమె చెప్పారు.

హోదీ మెమోరియల్ రాత్రి క్రికెట్ పోటీ

హైదరాబాద్, సెప్టెంబర్ 13 :

హోదీ మెమోరియల్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో యీనెల 18వ తేదీన విజయనగర్‌కాలనీ మైదానంలో హోదీ మెమోరియల్ ఒకరోజు రాత్రి క్రికెట్‌పోటీలు జరుగుతాయని క్లబ్ ఉపాధ్యక్షుడు శ్రీ మహమ్మద్ తాజుద్దీన్ అరీఫ్ తెలిపారు.

ఎ.పి.ఎస్.రెడ్డి సస్పెన్షన్‌కు నిరుద్యోగసిండికేట్ ఖండన

హైదరాబాద్, సెప్టెంబరు 13 :

సీనియర్ ఐ. ఎ. ఎస్. అధికారి శ్రీ ఎ. పి. ఎస్. రెడ్డిని, రాష్ట్ర ప్రభుత్వం సస్పెండ్ చేసినందుకు ర

ధర్మవరం ఏ ఎస్పీ శ్రీమతి తాజ్‌దీప్ ప్రతిహస్త కునుకుంట్ల గ్రామంలో ఇళ్లస్థలాలు పంచుతున్న దృశ్యం.

అణుయుద్ధప్రమాదంపై హెచ్చరిక కేంద్రం

న్యూయార్క్, సెప్టెంబర్ 13 : అణు నిరాయుధీకరణకు బారల్,మరో అయిదుదేశాలు తీసుకున్న చొరవను ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ పెరెజ్ డి క్యుయెర్ సమర్థించాడు. ప్రమాదవశాత్తు అణుయుద్ధం సంభవించకుండా ఒక 'హెచ్చరిక కేంద్రం' నెలకొల్పాలని కూడా ఆయన సూచించాడు.

ఈనెల 16వ తేదీన ప్రారంభంకానున్న సమితి సర్వప్రతినిధిసభ 41వ సమావేశానికి సమర్పించే నివేదికలో శ్రీ డిక్యూయెర్ ఈ సూచనచేశాడు. ప్రత్యర్థి దేశం తమపై అణ్వస్త్రం ప్రయోగిందనో తప్పుడు సమాచారం అందుకుంటల్లగాని, ఎవరైనా రహస్యంగా అణ్వస్త్రాలు సంపాదించి ప్రయోగించడం వల్ల గాని, అణుయుద్ధం వల్ల ఏర్పడే ప్రమాదం వుందని, తా.సు. జరుగుతాయి. శ్రీ డిక్యూయెర్ పదవీకాలం సూచించిన 'హెచ్చరిక కేంద్రం' ద్వారా కొంతమేరకు ఈ ప్రమాదం తగ్గించవచ్చని ఆయన అన్నాడు.

భారత్, అర్జెంటీనా, టాంజానియా, గ్రీస్, స్వీడన్, మెక్సికో నాయకులు ఇటీవల మెక్సికోలో సమావేశమై అగ్ర రాజ్యాల అణుపరీక్షలను నిర్వహించడానికి సంసిద్ధత వెలిబుచ్చాయి. ఇందుకు సమితి సహాయం అందించడానికి సిద్ధమని శ్రీ డిక్యూయెర్ అన్నాడు.

అణుపరీక్షల నిర్ధారణ, అణుపరీక్షల నిషేధ ఒప్పందాల అమలు విషయంలో తోడ్పడే సామర్థ్యం ఐక్యరాజ్య సమితికి వున్నదని, ఈ సామర్థ్యాన్ని వినియోగించుకోవాలని శ్రీ డిక్యూయెర్ కోరాడు.

16వ ప్రారంభమయే సర్వ ప్రతినిధి సభ సమావేశాలు మూడు నెలలపాటు జరుగుతాయి. శ్రీ డిక్యూయెర్ పదవీకాలం కూడా ముగియబోతున్నది.

అఫ్గన్ సమస్యను సమితిఆధ్వర్యంలో పరిష్కారం కుదిర్చే ప్రయత్నంలో ప్రగతి సాధించినా, రాజకీయ పరమైన నిర్ణయాలు జరగవలసి వున్నదని, వరి ష్కారంలో ఆలస్యం వల్ల ఆఫ్గన్ శరణార్థుల బాధలు పెరుగుతాయని శ్రీ డిక్యూయెర్ తన నివేదికలో చెప్పాడు.

అంతర్జాతీయ స్థాయిలో నూతన ద్రవ్యాల దొంగ రవాణా అరికట్టడానికి సంకల్పించి అంతర్జాతీయ కార్యాన్ని సమితి రూపొందించిందని, దాని ని ప్రభుత్వాలు ఆమోదించి అమలు చేయవలసి వుంటుందని ఆయన అన్నాడు.

నల్లజాతి ప్రజలతో రాజీపడి వారి డిమాండ్లను పరిష్కరించే సమయం దాటిపోతున్నదని దక్షిణాఫ్రికా ప్రభుత్వాన్ని సమితి సభ్య దేశాలు ఒత్తిడి చేయాలని ఆయన సూచించాడు.

తెలుగు సారాకు తమిళ సీసాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 13: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న "వాడణి వాహిని" పథకానికి సీసాలు సప్లయిచేసే కాంట్రాక్టును తమిళనాడుకు చెందిన శ్రీ వడియార్‌కు సహాయపడే ఉద్దేశ్యంతోనే ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు వడియార్ కంపెనికి అప్పగించారని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కాంగ్రెస్ శాసనసభ్యుడు శ్రీ పి. జనార్దనరెడ్డి ఆరోపించాడు.

రాష్ట్రంలో ప్రభుత్వ గ్లాస్ ఫాక్టరీతో సహా, మరో మూడు గ్లాస్ ఫాక్టరీలు ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి శ్రీ రామారావు శ్రీ వడియార్ నుండి డబ్బు తీసుకొని సీసాలలో సారా నింపే పథకానికి అవసరమైన సీసాలను పరపరా చేసే అర్డరును తమిళనాడులోని వడియార్ కంపెనికి అప్పగించారని శ్రీ జనార్దన రెడ్డి శుక్రవారం పత్రికల వారితో మాట్లాడుతూ చెప్పాడు.

ఈసీసాలను రాష్ట్రంలోని గ్లాస్ కర్మాగారాలకె అప్పగిస్తే ఇక్కడివారికి ఉపాధి లభించేదని ఆయన అన్నాడు.

వాడణివాహిని పథకానికి 4 కోట్ల సీసాలు అవసరమనీ, ఈసీసాల సరఫరాకు ప్రభుత్వం టెండర్లు పిలవకుండా మద్రాసులోని వడియార్ కంపెనికి అప్పగించారని ఆయన చెప్పాడు.

మద్రాసులో సారా నిషేధిస్తున్నందున అక్కడగల సీసాలను ఇక్కడికు పంపించేందుకే అక్టోబర్ 1నుండి ప్రవేశపెట్టదలచిన వాడణివాహిని పథకాన్ని 1987 జనవరికి ప్రభుత్వం వాయిదా వేసిందని ఆయన ఆరోపించాడు.

రెండు రూపాయలకు కిలో బియ్యం సప్లయి చేస్తున్న విధంగానే తెలుగు సారా సప్లయి చేస్తున్న విధంగానే తెలుగు సారా సప్లయి చేయకపోవడం వల్ల ప్రవేశ పెట్టాలని శ్రీ రెడ్డి ప్రభుత్వానికి సూచించాడు.

టీడీపీ సారా తయారు చేసేందుకు ప్రభుత్వానికి రు. 1.20లు ఖర్చవుతోందనీ, ప్రభుత్వం ఆ సారాను టీడీపీకు 7.40లకు కాంట్రాక్టర్లకు అమ్ముతుందగా, కాంట్రాక్టర్లు వినిమయదారులకు దానిని టీడీపీ రు.45లకు విక్రయిస్తున్నారని శ్రీ రెడ్డి వివరించాడు.

టీడీ చేసిన సీసాలలో సారా అమ్మేందుకు నిరుద్యోగ యువకులకు ప్రభుత్వం లైసెన్సులు ఇవ్వాలని ఆయన సూచించాడు.

టీడీ చేసిన సీసాలలోని సారా రిటైల్‌గా గూడా విక్రయించ వచ్చునని ప్రభుత్వం ఉత్తర్వు జారీచేసిందనీ, దాని వల్ల కల్తీ జరిగే అవకాశం లేదా అని ఆయన ప్రశ్నించాడు.

రిజర్వేషన్ల వ్యతిరేకోద్యమంలో ఇం.కాం.నాయకులు,నాదెండ్లహస్తం

హైదరాబాద్, సెప్టెంబర్ 13

బి.సి.ల రిజర్వేషన్లపై కొంతకాలం సాగిన ఉద్యమాన్ని అన్ని విద్యార్థి సంఘాలు విరమించుకోగా నాదెండ్ల భాస్కర్యా, తైఎస్.రాజశేఖరరెడ్డిల ఏకంటుగా నవసంవర్షణ సమితిలో పనిచేసిన సునీల్‌కుమార్‌చౌదరి సరికొత్త వింత వింత ప్రకటనలు చేయడం హాస్యాస్పదమని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీ అరవలమోహనరావు ఒక ప్రకటనలో తీవ్రంగా విమర్శించాడు.

నాదెండ్లలో పచ్చి నాదెండ్లలోపాలే పార్టీనుండి వెళ్ళిపోయిన వంచకులకు తెలుగుదేశంపార్టీనిగాని నాయకుణ్ణిగానీ విమర్శించేహక్కు లేదని ఆయనఅన్నాడు.

రిజర్వేషన్ల వ్యతిరేకోద్యమం ప్రారంభమయిన నాటినుండి యిందులో కాంగ్రెసు (ఐ) నాయకులతోపాటూ నాదెండ్లయొక్క ప్రచ్ఛన్నహస్తాలున్నాయన్న ప్రజల అనుమానాన్ని సునీల్‌కుమార్‌చౌదరి తన ప్రకటనలో దృవపరిచారని మరి ఆ నాయకులు దీనికి ఏంజవాబు చెప్పగలరోప్రజలు వేచిచూడాలి అన్నాడు.

సచివాలయంలోని కొందరు ఉద్యోగస్తులు ముఖ్యమంత్రి కార్యాలయంపై, పత్రికలు వారిపై చేసిన దాడిని ప్రజలందరూ ఖండించగా కనీసం రాష్ట్రంలోని యితర ఉద్యోగులు కూడా హేయమైనదిగా భావించిన దౌర్భాగ్య దుర్యోగ సమర్థిస్తున్నామనీ, తన పోరాటాన్ని కొనసాగిస్తున్నానని శ్రీ సునీల్ కుమార్. నవ సంవర్షణ సమితి వారు నిర్ణయాన్ని కూడా కాలదన్ని నిగ్గుమాలిన ప్రకటన చేయడం విద్యార్థులను వెర్రివాళ్లుంచే విఫల యత్నం - మాత్రమేనని శ్రీ మోహనరావు తమ ప్రకటనలో పేర్కొన్నాడు.

అతి సున్నితమైన రిజర్వేషన్ల సమస్యపై కొత్త కమీటీలను చేసి కూలంకషంగా పరిశీలన జరిపిన తదుపరి ప్రభుత్వము తగు తీర్పులు తీసుకొనుటకు ఒప్పందం చేసుకున్న మేరకు ఉభయ విద్యార్థి సంఘాలు తుద్యమాన్ని విరమించి విజ్ఞతను చూపినందుకు వారిని ఆయన అభినందించాడు.

ఢిల్లీ అణుశాస్త్రి కేంద్రంలో 'పెల్లెట్రాన్'

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 13:

దేశరాజధానిలో కొత్తగా నెలకొల్పిన 'అణుశాస్త్ర కేంద్రం'లో అత్యంత శక్తివంతమైన 'న్యూక్లియర్ పార్టికిల్ యాక్సిలేటర్' ఏర్పాటుకాబోతున్నది. దేశంలోని విశ్వవిద్యాలయాల్లో పరిశోధకులకు ఇది ఎంతో తోడ్పడుతుంది. దానికయే ఖర్చు ఏడుకోట్ల 50లక్షలు విశ్వ విద్యాలయ గ్రాంట్లసంఘం నుంచి అందింది. ఈపరికరాన్ని 'పెల్లెట్రాన్' అంటాడు.

గుర్తుతెలియని శవం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 13

కుకట్‌పల్లి శివారుల్లో ఒక గుర్తు తెలియని శవం పోలీసులకు లభ్యమయింది.

కుకట్‌పల్లి శివారులో వున్న మైసమ్మ చెరువులో ఈ శవం తేలుతూ కనపడుతుంటే పోలీసులు దైవకు తీశారు. పాతికేళ్ళ వయసు గల ఈ వ్యక్తి సిమెంటు రంగు ట్రౌజరు ఎడుపురంగు గల హాఫ్ బనియన్ తొడిగి వున్నాడని పోలీసులు తెలిపారు.

సెప్టెంబరు 16న నర్సుల నిరసన దినం

కడప, సెప్టెంబర్ 13 :

రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఆస్పత్రులు, డిస్పెన్సరీలలోని హెడ్ నర్సులు, స్టాఫ్ నర్సులు సెప్టెంబరు 16వ తేదీని అసంతృప్తి దినంగా పాటించి, నల్ల బ్యాడ్జీలు ధరించి పనిచేస్తారు. రాష్ట్ర నర్సుల సంఘం, కడప జిల్లాశాఖ సమావేశంలో, నాల్గవ వేతన సంఘం నర్సుల జీత, భత్యాల విషయంలో అన్యాయం చేసిందని విమర్శించారు. బదిలీల విషయంలో అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపించారు.

ప్రభుత్వం తమ కోర్కెలను ఆమోదించక పోతే, సమ్మెకు పూనుకొంటామని హెచ్చరించారు.

వాంతులు, విరేచనాలతో శింగనమల విద్యార్థి మృతి

శింగనమల, సెప్టెంబరు 13 :

శింగనమల ఉన్నత పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న గురుగుంట్లకు చెందిన విద్యార్థి వత్తిపాటి భాస్కర్ వాంతులు, విరేచనాల వల్ల బుధవారం రాత్రి మరణించాడు. విద్యార్థిమృతికి సంతాప సూచికంగా గురువారం పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు రెండు నిమిషాలు మౌనం పాటించి పాఠశాల మూసివేశారు.

ఇది ఇలా వుండగా శింగనమల మండలం ఉల్లికల్లులో ఇద్దరికి, నార్పల మండలం చామలూరులో ఒకరికి విరేచనాలు, వాంతులు అయినట్లు తెలిసింది. కలరా వ్యాపించినందని ప్రజలు భయపడుతున్నారు. అధికారులు వెంటనేతగిన చర్యలు తీసుకొని వ్యాధిని నిరోధించాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు. (కం)

గొర్రెల కాపరుల రక్షణకు వినతి

జోగిపేట, సెప్టెంబరు 13 :

గ్రామాలకు దూరంగా గొర్రెలను పోషించుకొంటూ జీవిస్తున్న గొర్రెల కాపరులకు నందిపోట్లు, దొంగలకు దారి నుంచి రక్షణ కల్పించాలని మెదక్ జిల్లా కురుమ సంఘం విజ్ఞప్తి చేసింది. జోగిపేట ఉన్ని పారిశ్రామిక సంఘంలో జరిగిన జిల్లాస్థాయి కురుమ సంఘంలో నలభై గొర్రెలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వం శ్రద్ధ వహించలేదని ఆరోపించారు.

సమాజంలో కురుమకులం చాలావెనుక బడి ఉన్నదని, ఈ కులం అభివృద్ధికి ప్రభుత్వం శ్రద్ధవహించాలని పథ విజ్ఞప్తి చేసింది.

కురుమ కులాన్ని విద్యాపరంగా, సాంఘికంగా ముందుకు తీసుకొని రావడానికి జిల్లాస్థాయిలో కురుమ సంఘానికి తన శ్రేణి కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. అధ్యక్షుడు బి.ఎల్. ప్రసాద్ (జోగిపేట) ఉపాధ్యక్షులు ఎన్.జి. పర్వింహులు (జహీరాబాద్), పి. రామస్వామి (గజ్వేలు) ప్రధాన కార్యదర్శి ఎం. రాజమల్లయ్య (సింగూర్ ప్రాజెక్టు) సహాయ కార్యదర్శి దుర్గయ్య (నర్సాపూర్), కోశాధికారి జి. మల్లయ్య (జోగిపేట) మరో 15 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకొన్నారు.

సరిహద్దుల తనిఖీ

హిందూపురం, సెప్టెంబరు 13

హిందూపురం పంచాయితీసమితిలోని రాష్ట్ర సరిహద్దు ప్రాంతాలైన కొత్తబయ్యన్నపల్లి, పూలేరు, వెంకటరమణపల్లి, పోలేపాండ్లపల్లి చెక్‌పోస్టు ప్రాంతాలలో పెనుకొండ సబ్‌కలెక్టరు శ్రీప్రభాకరరావు తమ సిబ్బందితో ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈగ్రామాలలో వ్యాపారులు వేరుశనగ కాయలు విలువజేసి కర్నాటక రాష్ట్రానికి అక్రమంగా రవాణా చేస్తున్నట్లు తెలిసి తనిఖీలు చేశారు. అయితే వేరుశనగధర పెరగడంతో ఇదివరకే వ్యాపారస్తులు వాటిని కర్నాటకకురవాణా చేసినట్లు, అందువల్ల ఎవరూపట్టుబడనట్లు తెలిసింది. అక్రమ వేరుశనగ రవాణాకు పాల్పడితే కఠినచర్యలు తీసుకొంటామని సబ్‌కలెక్టరు వ్యాపారులను హెచ్చరించారు.

బాగ్దాద్‌లో ప్రేలుడు

బాగ్దాద్, సెప్టెంబరు 13 :

ఇరాక్ రాజధాని బాగ్దాద్‌లో పెద్ద ప్రేలుడు సంభవించినట్లు ప్రత్యక్షసాక్షులు తెల్పారు. ప్రెస్‌విచ్ టైం ప్రకారం గురువారం రాత్రి 8.20 గంటలకు ఈ ప్రేలుడు ధ్వనిని విన్నామని వి. అదిబహుశ ఇరాన్ చోదితాస్త్రాలవల్ల కలిగి ఉండవచ్చునని చెప్పారు.

ఈ ప్రేలుడువల్ల దట్టమైన పొగ పైకి లేచిందని బాగ్దాద్ వాస్తవ్యులు తెల్పారు. అయితే ప్రేలుడును గురించి ఎంతమంది మరణించినదీ, ఎంతమంది గాయపడినదీ అధికార ప్రకటన వెలువడలేదు.

ప్రేలుడు ఫలితంగా కొన్ని ఇళ్ళల్లో కిటికీ రెక్కలు ఊడి పడిపోయాయి. ప్రేలుడు అనంతరం అంబులెన్సు సైరన్ల మోత వినిపించినట్లు ప్రజలు తెల్పారు.

ఆర్థిక పారిశ్రామిక కేంద్రాలకు దూరంగా ఉండాలని ఇటీవల ఇరాన్ ప్రజలకు హెచ్చరిక చేసిఉన్నది.

సంఘాలు-కార్యవర్గాలు

హైదరాబాదు, విజయనగర్ కాలనీ సంక్షేమ సంఘం కార్యవర్గం:

అధ్యక్షుడు: చవాకుల నరసింహమూర్తి, ఉపాధ్యక్షుడు: పి. వి. ఆదినారాయణశాస్త్రి, కార్యదర్శి: టి. చిత్తరంజనదాసు, సంయుక్త కార్యదర్శి: జి. వెంకటరెడ్డి, కోశాధికారి: డి. ఎస్. ఆర్. శాస్త్రి.

నేడు టివిలో

ఉ. 9.30 ప్రభాతి
9.30 యోగఅవుర్ స్వాస్థ్య
10.30 పావన్ పైన్
10.30 ఆరోహ
11.00 అప్నే ఆప్
11.15 సీక్రెట్ ఆఫ్ ది సీ
12.00 కచ్చీధూప్
12.30 చోటీ బడీ బాతే
మ. 1.00 బజానా
1.30 అస్సామీ చలనచిత్రం "ప్రతిధ్వని"
4.10 క్రీడా ప్రపంచం
4.50 ఆసియా క్రీడలకు భారత్ సన్నాహాలు
5.15 విక్రం అవుర్ బేతాల్
5.45 హిందీ చలనచిత్రం "ఫిర్ జనమ్ లేంగేహమ్"
7.30 వార్తలు
7.45 చలనచిత్రం తదుపరి భాగం
8.25 జమ్మూలోని దేవాలయాలు-డాక్యుమెంటరీ చిత్రం

జాతీయ కార్యక్రమాలు

8.40 సమాచార్
9.00 ఇంగ్లీష్ న్యూజ్
9.30 ఆంగ్లంలో వార్తలు
10.30 పోకస్-కరెంట్ అఫైర్స్
10.50 హిందీ డిస్కోత్సవ కార్యక్రమం
10.50 కేరళలోని ఓణం పండుగ వేడుకలు
11.15 ముఖ్యవార్తలు

ఆంధ్ర సచిత్ర వారపత్రిక తప్పక చదవండి

నేడే చూడండి! విజయవంతమైన 75వరోజు

తారకరామ హైదరాబాద్ 2.30 6.15 9.30
మనోహర్ సికింద్రాబాద్ 2.15 6.30 9.30
రామయ్య చిత్రమందిర్ వరంగల్ (ఉదయం ఆటలు)
కిన్నెరసాని ఖమ్మం (ఉదయం ఆటలు)
ప్రభాత్ విజయవాడ (ఉదయం ఆటలు)
హనుమాన్ మహబూబ్‌నగర్ భవానీ ఖాదీపేట

అడ్వాన్స్ బుకింగ్ :- తారకరామ థియేటర్లలో ప్రతి ఆటకు ఒక గంట ముందుగా ఇవ్వబడును.
— రామకృష్ణ రిలీజ్

నేడే చూడండి! నేడే చూడండి!

పత్రికలు&ప్రజలు ప్రశంసిస్తున్న చిత్రం

"నాన్న"

రాజేంద్రకుమార్ నాన్న

తా॥ సంజయ్‌దత్, కుమార్‌గౌరవ్, అమ్రితాసింగ్, పూనమ్ ఢిల్లాన్, సూరజ్, వంకడ్ ఉదాస్ & పరేష్ రావల్

నేడు 4 ఆటలు

సప్న 35mm ఎ/సి-హైదరాబాదు 11.30 2.45 6.00 9.00
నటరాజ్ 70mm ఎ/సి-సికింద్రాబాదు 11.30 2.30 6.00 9.00
సూరజ్ ఎ/సి 12.00 3.15
షామ్ ఎ/సి 6.30 9.30

అడ్వాన్స్ బుకింగ్ :- రద్దీ ఎక్కువగా వుంది. సప్న నందు ఉ. 11 గం.ల నుండి మ. 1 గం. వరకు మాత్రమే. నటరాజ్&షామ్ నందు ఉ. 11 గం.ల నుండి 1 గం. & సా. 4 గం.ల నుండి 6 గం.ల వరకు గలదు. సూరజ్ నందు ప్రతి ఆటకు ఒక గంట ముందుగా ఇవ్వబడును. -పిక్చర్ ఎంటర్ ప్రైజెస్ విడుదల

నేడే చూడండి! నేడే చూడండి!

నేడు 4 ఆటలు

గమనిక :- ఈ చిత్రంపై ప్రత్యేకకార్యక్రమం ఈరోజు రాత్రి 9.30గం.లకు హైదరాదాద్ వివిధ భారతి. వాణిజ్య ప్రసార విభాగం నుండి విని ఆనందించగలరు.

మురళీమోహన్ సమర్పణలో ఉదయభాస్కర్ ఆర్ట్ పిక్చర్స్ వారి

త్రివర్ణ పతాకాలు

శ్రీదాసరి దర్శకత్వం మాగంటి వెంకటేశ్వరరావు నిర్మాత

సంధ్య 35 ఎం ఎం హైదరాబాద్ 11.00 2.15 6.00 9.00
అంజలి సికింద్రాబాద్ 11.00 2.15 6.00 9.00
మీరా డీలక్స్ వరంగల్ 11.00 2.15 6.00 9.00
శీష్‌మహల్ అమీర్‌పేట 11.45 3.00 6.45 9.45
కుమార్ 70 ఎం ఎం కాచిగూడ రోజు 2 ఆటలు ఉ. 10.30 & సా. 1.30
సురేష్ నిజామాబాద్ 12.00 3.00 6.45 9.45
వెంకట్రాది దిల్‌సుక్‌నగర్ 12.00 3.00 6.45 9.45
రాధిక వరంగల్
శ్రీదేవి హనుమకొండ
నటరాజ్ కరీంనగర్
అశోక్ విజయవాడ
కిన్నెరసాని ఖమ్మం

-శ్రీనివాస ఫిలింస్

18వ తేది గురువారం విడుదల

సీతారామ కళ్యాణం

తా॥ బాలకృష్ణ, రజనీ

రామకృష్ణ 70 ఎం ఎం (అబిడ్స్)

రోజు ఉ. 11.30 గం.కు ఒక ఆట

(బ్లాక్ అవ్ లెన్స్‌పై చూసి ఆనందించండి.)

18వ తేది గురువారం బ్రహ్మాండమైన విడుదల

మిక్కిలి పుర్రాతలుగించే యాక్షన్, అత్యధ్భుత కథనాన్నిచ్చే వెస్టర్న్ చిత్రం. ఇంటర్‌నగరాల ప్రేక్షకులకు కనువిందు చేయడానికి విచ్చేస్తున్నది.

"సిల్వరాడ"

సైక్లైన్ 70ఎంఎం నందు రోజు 4 ఆటలు

మొదటి వారానికంతటికి అడ్వాన్సు బుకింగ్ రేపే ప్రారంభం ఉ. 11 గం. నుండి సా. 6 గం. వరకు విశ్రాంతంగా గలదు ముందుగా బుక్ చేసుకోండి.

... కొండియా నుండి విడుదలైన పొట్ట చిత్రం.

విజయవంతమైన 2వ వారం

రోజు 3 ఆటలు

గమనిక : కొత్తసినిమా విడుదలయిన సందర్భంగా సంధ్య 35 ఎంఎం థియేటర్లో ఉదయం ఆటలు ప్రదర్శింపబడవు. తిరిగి రేపటినుండి ప్రదర్శింపబడును.

అమరావతి వారి

చిన్న ఇల్లు

K.భాగ్యరాజ్ ఇళయరాజా సైటం: శ్రీకాయికృష్ణ

మీరా ఎ/సి 2.30 6.00 9.00

రేపటి నుండి
రాజేశ్వర్ సికింద్రాబాద్ ఉ. 11.30 గం.కు
సీతారామ వరంగల్ (ఉదయం ఆటలు)

— సైటం: శ్రీ కాయికృష్ణ

విజయవంతమైన 24వ సంయుక్త వారం

రోజు 3 ఆటలు

రేపటి 15-9-86 నుండి

సుదర్శన్ 35mm ఎ/సి హైదరాబాద్ 2.30 6.00 9.00
అంజలి సికింద్రాబాద్ రోజు ఉదయం ఉ. 11.00 గం.లకు
కాకతీయ 70mm (వరంగల్)
సుందర్ (ఖమ్మం)
వెంకటేశ్ (సిద్దిపేట)
నటరాజ్ విజయవాడ
బాలకృష్ణ కరీంనగర్ (ఉదయం ఆటలు)
శ్రీరామ కొత్తగూడెం
నటరాజ్ నల్గొండ
నర్తకి మహబూబ్‌నగర్
కవిత 70mm (గోదావరిఖని)

అడ్వాన్సుబుకింగ్ :- సుదర్శన్ 35 ఎంఎం లో రోజు ఉ. 11 గం.ల నుండి మ. 12 గం.లవరకు & సా. 4నుండి 5 గం.ల వరకున్నూ గలదు.

సైటం: సురేష్ ఫిలింస్ డిస్ట్రిబ్యూటర్స్

వరద బాధితులకు వస్త్రాల పంపిణీ

హైదరాబాదు, సెప్టెంబరు 13:

గోదావరి వరదలలో సర్వస్వం పోయిన వారి సహాయార్థం నాగార్జున ఫెర్టిలైజర్స్ కెమికల్స్ లిమిటెడ్, దాని అనుబంధ సంస్థల ఉద్యోగులు ఒకరోజు జీతం విరాళంగా ఇచ్చారు. యాజమాన్యం దానికి తగినంగా విరాళంగా కలిపి సహృదయమైన మొత్తాన్ని విరాళంగా కలిపి రు. 50పేల విలువైన చీరలు. దోవతులు తూర్పుగోదావరి జిల్లాలోని వరద బాధితులకు పంచారు.

ముఖ్యమంత్రి వరద బాధితుల సహాయనిధికి విరాళంగా మరో లక్ష రూపాయలు అందచేయాలని నిర్ణయించారు.